నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | మే 25, 2024 | www.navatelangana.com

ప్రశాంతంగా పాలిసెట్ పరీక్ష

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాలకు శుక్రవారం నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని 16 సెంటర్‌లలో పరీక్ష నిర్వహించినట్టు ప్రభుత్వ సాంకేతిక కళాశాల జిల్లా సమన్వయ కర్త ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఏ.యస్. ఫణిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షకు 5586 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 4961 మంది విద్యార్థులు హాజరైనట్టు తెలిపారు. అందులో బాలురు 2559 మంది, బాలికలు 2402 మంది మొత్తంగా 88.81 శాతం మంది విద్యార్థులు హాజరు అయ్యారు అని అన్నారు. ఈ పరీక్ష ఫలితాలు రెండు వారాలలో విడుదల అవుతాయని. పాలిసెట్ 2024 పరీక్షకు సహ సమన్వయ కర్త బి్రు వంశీ కృష్ణ, ప్రత్యేక పర్యవేక్షణ అధికారి ఎ. గంగాధర్ రావు పర్యవేక్షించారు. అంతేకాకుండా సహకరించిన రెవిన్యూ, పోలీస్, విద్యుత్, మునిసిపల్, విద్య, వైద్య ఆరోగ్య, ఆర్టీసీ వివిధ శాఖలుకు కృతజ్ఞతలు తెలిపారు.

అవగాహన ఉంటేనే సైబర్ నేరాల కట్టడి


నవతెలంగాణ-భిక్కనూర్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో కళాబృందం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం వారు విద్యార్థినీ విద్యార్థులు ఊతకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే షీ టీంకు సమాచారం అందించాలని, సైబర్ నేరాల బారిన పడకుండా స్మార్ట్ ఫోన్‌లో వచ్చే ఓటీపీలు, మోసపూరితమైన యాప్స్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దని సూచించారు. సైబర్ నేరాలు జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ప్రభాకర్, సాయిలు, శేషారావు, షీ టీం బృందం, పీసీ భూమయ్య రాజేందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గప్‌చుప్..



- సైలెంట్ అయిన ఎంపీ అభ్యర్థులు
- దగ్గర పడుతున్న ఫలితాల తేదీ
- ఫలితాలపై స్పష్టత లేకపోవడంతో మౌనం
- అంతుచిక్కని ఓటరు నాడి

నవతెలంగాణ-నిజామాబాద్

గత కొద్ది రోజుల క్రితం దాకా రాష్ట్రంలో ఎన్నికల హడావుడి హడావీడి అంతా ఇంత కాదు. ఎప్పుడైతే పోలింగ్ ముగిసిందే.. తర్వాత నాయకులంతా గప్‌చుప్ అయ్యారు. పోలింగ్ అనంతరం పోలింగ్ తీరు బూత్‌ల వారీగా వివరాలు జోడీకరించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అంచనా వేసుకున్నారు. తమదే గెలుపంటూ ప్రకటనలు చేసిన అభ్యర్థులు అనంతరం సైలెంట్ అయిపోయారు. పోలింగ్‌కు, ఫలితాలకు మధ్య గ్యాప్ రావడంతో అందరూ మౌనంగా ఉండిపోయారు. దీనికి తోడు ఫలితాలపై స్పష్టత లేకపోవడం, గెలుపుపై పక్కాగా సమాచారం లేకుండా పోయింది. పోరు హోరాహోరీగా సాగడం తో ఓటరు నాడి సైతం అంతుచిక్కకపోవడంతో అభ్యర్థులు సైలెంట్ అయ్యారు.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రెండు లోక్‌సభ నియోజకవర్గాలకు ఈ నెల 13న పోలింగ్ జరిగిన విషయం విధితమే. నిజామాబాద్ సెగ్మెంట్ స్థానంలో కాంగ్రెస్ నుంచి జీవన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అరవింద్ పోటీపడ్డారు. కాగా జహీరాబాద్ స్థానానికి కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్, బీఆర్‌ఎస్ నుంచి గాలి అనిల్‌కుమార్, బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ బీబీపాటిల్ పోటీలో నిలిచారు. అయితే ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటదని భావించినా.. బీఆర్‌ఎస్ అభ్యర్థులు సైతం తమ ప్రభావం చూపించారు. ఎవరు గెలిచినా.. చాలా తక్కువ మెజార్టీతో గెలిచే అవకాశం ఉంది. క్రాస్ ఓటింగ్ కూడా బాగా జరిగినట్టు ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే క్రాస్ ఓటింగ్ ఎవరికి లాభం చేకూర్చుతుందోనన్న చర్చ కూడా నియోజకవర్గంలో జరుగుతోంది. ఈ పరిణామాల దృష్ట్యా ఏ అభ్యర్థికీ కూడా తన గెలుపుపై స్పష్టత రావడం లేదు.

నాయకులు గప్‌చుప్..

పార్లమెంట్ ఎన్నికలు ముగిశాక ఆయా పార్టీల నుంచి పోటీ చేసిన అభ్యర్థులు మౌనంగా ఉన్నారు. గెలుపు కోసం ఎన్నికల్లో ఎంతో తీవ్రంగా శ్రమించిన అభ్యర్థులు ఫలితాలకు ఇంకా చాలా సమయం ఉండడంతో రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. అయితే పోలింగ్ బూత్‌ల వారీగా ఎజెంట్ల నుంచి పోలింగ్ సరళి, గెలుపుపోటముల పై ప్రభావం, తదితర విషయాలపై ఆరా తీస్తున్నారు. తమకు అనుకూలమని భావించిన నియోజకవర్గాల్లో ఓటింగ్ బాగా జరిగిందా.. తాము అనుకున్న మెజార్టీ వస్తుందా.. అనే అంశాలపై అంతర్గతగా చర్చించుకుంటున్నట్టు సమాచారం. ఆయా పార్టీల బూత్, గ్రామ, మండల, నియోజకవర్గాల ఇన్‌చార్జిల నుంచి కూడా సమాచారం తెప్పించుకుంటున్నారు. అలాగే ఇతర కొన్ని ప్రయివేట్ సంస్థల ద్వారా కూడా సిక్రెట్ సర్వేలు చేయించుకుంటున్నట్టు తెలుస్తోంది. అయితే ఎన్ని విధాలుగా సమాచారం తెప్పించుకున్నా.. ఎన్ని సర్వేలూ చేయించినా గెలుపుపై మాత్రం ఎవరికీ స్పష్టత రావడం లేదు. ఓటరు నాడి అంతుచిక్కడం లేదు. దాంతో అందరూ పైకి మేమే గెలుస్తామని చెబుతున్నప్పటికీ లోన మాత్రం ఆందోళనలోనే ఉన్నారు. అందుకే అభ్యర్థులందరూ సైలెంట్ అయ్యారని నియోజ కవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

గ్రామాల్లో కనిపించని హంగామా..

ఎన్నికలు అంటే మనకు ఓ పెద్ద పండుగ. ప్రతీ పల్లెలో కొత్త వాతావరణం నెలకొంటుంది. ఎన్నికల నోటిఫికేషన్ నుంచి పోలింగ్ రోజు వరకూ ఆ హంగామ అంత ఇంతా కాదు. గ్రామాల్లో ఆయా పార్టీల అభ్యర్థుల తరపున గ్రామ స్థాయి నాయకులు చేసే ప్రచారం మమూలుగా ఉండదు. తమ నాయకుడి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం, పోస్టర్లు పంచడం, బ్యానర్లు కట్టడం, ప్రత్యేకంగా కమిటీలు వేసుకోని మరీ ప్రచారం చేయడం. ఇలా అనేక కార్యక్రమాల్లో ఎన్నికలు ముగిసే వరకు గ్రామంలో చాలా హడావీడిగా ఉంటుంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఈ హంగామా రెట్టింపు స్థాయిలో కనిపించింది. ఈ నెల 13న ఎన్నికలు ముగియడంతో గ్రామాల్లో అంతా సైలెంట్ అయిపోయింది. గ్రామ స్థాయి క్యాడర్ రాజకీయ కార్యక్రమాలు దూరంగా ఉంటున్నారు. ఎన్నికల్లో ప్రత్యర్థులుగా ఉన్న వారే.. ఇప్పుడు అందరూ కలిసి ఇతర పనుల్లో నిమగ్నమయ్యారు.



గంట వ్యవధిలో..

కూతురు, తండ్రి మృతి

- చికిత్స పొందుతూ కూతురు,
- ఆస్పత్రి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో తండ్రి..
- వీరన్నగుట్టతండాలో విషాదం

వివరాలు మెయిన్‌లో..



మాలోత్ జ్యోతి, రాథోడ్ లక్ష్మణ్ (ఫైల్)

విద్యుత్ఘాతంతో దగ్ధమైన

టీటీడీసీ రికార్డు గది

- కాలిపోయిన రికార్డులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్ శివారులోని సాంకేతిక శిక్షణ అభివృద్ధి కేంద్రం (టీటీడీసీ) భవనంలోని రికార్డు గది, పక్కనే గల మరోగదిలో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు అంటుకున్నాయి. పొగలను గమనించిన స్థానిక సిబ్బంది వెంటనే డీఆర్డీవో అధికారులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే వచ్చి మంటలను ఆర్పివేశారు. కాగా డీఆర్డీఓ ఆఫీసు పాత కలెక్టర్ కార్యాలయంలో కొనసాగేది. ఇటీవల కొత్త కలెక్టరేట్‌కు మారడంతో అక్కడ ఉన్న రికార్డులు, ఫర్నిచర్‌ను తీసుకొచ్చి డిచ్‌పల్లిలోని టీటీడీసీలో భద్రపరిచారు. ఈ భవనానికి మినీ కలెక్టరేట్‌గా గుర్తింపు కూడా ఉంది. ప్రతినెల జిల్లా స్థాయి సమావేశాలు ఈ ప్రాంగాణంలో కొనసాగుతున్నాయి. ఘటన స్థలాన్ని డీఆర్డీవో పీడీ సాయాగౌడ్, డీపీఎం శ్రీనివాస్ పరిశీలించారు.



మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతు

స్కూల్ యూనిఫామ్‌లను

సకాలంలో అందించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను సకాలంలో అందించేలా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. స్కూల్ యూనిఫామ్ లను కుట్టే బాధ్యతలను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించగా, డిచ్ పల్లి మండల కేంద్రంలోని మహిళా శక్తి కుట్టు కేంద్రాన్నీ కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ కేంద్రంలో కొనసాగుతున్న యూనిఫామ్‌ల తయారీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని జతల యూనిఫామ్ లను సిద్ధం చేశారు, ఇంకా ఎన్ని జతలు కుట్టాల్సి ఉంది, క్లాత్ మెటీరియల్ అందుబాటులో ఉందా, ప్రతిరోజూ సగటున ఎన్ని యూనిఫామ్‌లను తయారు చేస్తున్నారు.. తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పున్నప్రారంభం కావడానికి ముందే యూనిఫామ్‌లు ఆయా బడులకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులందరికీ స్కూల్ యూనిఫామ్‌లు అందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కొలతలకు అనుగుణంగా నాణ్యతతో యూనిఫామ్‌లు కుట్టేలా పర్యవేక్షణ జరపాలని, నిర్దిష్ట గడువులోగా తయారీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. యూనిఫామ్‌ల తయారీకి సంబంధించిన ప్రగతి నివేదికలను తనకు రోజువారీగా అందించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, డీఈఓ దుర్గాప్రసాద్, ఏపీడీ రవీందర్, ఎపిఎం రజిత తదితరులు ఉన్నారు.

కామారెడ్డి వాసులు సౌమ్యులు

- కేంద్ర బృందంతో కలెక్టర్ జితేశ్ వి.పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి



కామారెడ్డి జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ఇక్కడి ప్రజలు ఎంతో సౌమ్యులని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అమలవుచున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుతీరు, ప్రజాభిప్రా యం, ప్రజా సమస్యలపై అధ్యయనం చేయుటకు జిల్లాకు వచ్చిన 27 మంది కేంద్ర సెక్రెటరియేట్ బృందంతో శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ముగింపు సమావేశం నిర్వహించారు. మానవ వనరుల అభివృద్ధి ఆధ్వర్యంలో వివిధ మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం ఈ నెల 20 నుండి 24 వరకు ఐదు రోజుల పాటు జిల్లాలోని పద్మాజివాడ, శివాయిపల్లి, నర్సన్నపల్లి, దోమకొండ, ఫరీద్ పేట గ్రామాలలో అమలు జరుగుచున్న పలు కార్యక్రమాలను నిశితంగా అధ్యయనం చేసి సందేహాలను ప్రస్తావించడం పట్ల కలెక్టర్ ప్రశంసించారు. బృందం ఐదు రోజుల పాటు పాఠశాలలు,డిజిటల్ తరగతులు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామీణ ఉపాధి హామీ పనులు, స్వయం సహాయక బృందాల పనితీరు, ఆసుపత్రులు, విద్యుత్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, భూ సమస్యలు, అంతర్గత రహదారులు తదితర అంశాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యక్రమాలను లోతుగా అధ్యయనం చేయడం ద్వారా ఎక్కడ లోటుపాట్లు ఉన్నాయో గుర్తించి ఇంకా పటిష్టంగా అమలు చేయడానికి వీలవుతుందన్నారు. అట్టి కార్యక్రమాలు మారుమూల గ్రామీణ ప్రాంతాలకు చేరిన నాడే పథకాలకు సార్థకత, నిజమైన అభివృద్ధి జరిగినట్లని అన్నారు. పాఠశాలలో మంచినీరు, విద్యుత్, టాయిలెట్స్, చిన్న చిన్న మరమ్మత్తులు వంటివి చేపడుతున్నామన్నారు. విద్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలలో సోలార్ ప్యానల్ ల ఏర్పాటుపై అధ్యయనం చేస్తున్నామన్నారు. గ్రామ సభల ద్వారా పారదర్శకంగా రెండు పడకల ఇండ్ల కేటాయింపు, వివిధ రకాల పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ప్రతి కార్యక్రమం డబ్బుతో ముడిపడి ఉంటుందని, చాలా జాగ్రత్తగా కార్యక్రమాలు అమలు చేయవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ చందర్,

గురుకులాల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-రామారెడ్డి

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం 31లోగా దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ఉప్పల్వాయి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఎం సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 మార్చి లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు... వారి తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రూ ఒక లక్ష యాభై వేలు, పట్టణ రెండు లక్షలు ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో రూ 100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

విత్తనాలు కొనుగోలులో

జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-సదాశివనగర్

విత్తనాలు కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ అధికారి ప్రజాపతి సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ పలు సూచనలు చేశారు. 'వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన డీలరు నుంచే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలి. సీల్ సరిగ్గా ఉన్న బస్తాలను, ధ్రువీకరణ పత్రం (ట్యాగ్) ఉన్న వాటిని ఎంపిక చేసుకోవాలి. బస్తా ప్యాకెట్‌పై గడువు తేదీ, రకం పేరు, లాట్ నంబర్లను గమనించాలి. కొనుగోలు బిల్లుతోపాటు నెంబర్, విత్తనరకం, గడువు తేదీ ఉండేలా డీలర్ సంతకంతో కూడిన రసీదు పొందాలి. రైతు సంతకం కూడా బిల్లుపై ఉండేలా చూసుకోవాలి. ప్రైవేటు విత్తన సంస్థలు చేసే ప్రచారానికి ఆకర్షితులై విత్తనాలు కొనుగోలు చేయొద్దు. విత్తనాన్ని ఎంచుకునే ముందు వ్యవసాయ అధికారి, శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలి. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసిన విత్తనాలుంటే వాటిని తీసుకోవడం ఉత్తమం. ఎరువులను లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే కొనాలి. కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించిన సరైన బిల్లులు పొందాలి. డీలర్ బుక్‌లో రైతు విధిగా సంతకం చేయాలి. మిషన్‌కుట్టు ఉన్న ఎరువు బస్తాలు మాత్రమే కొనాలి. బస్తాపై ప్రామాణిక పోషకాలు, ఉత్పత్తిదారుల వివరాలు ఉండాలి. కొనుగోలు చేసిన ఎరువులు విషయంలో ఏదైనా అనుమానం వస్తే వెంటనే వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం అందించాలని' సూచించారు.

చివరిదశకు ధాన్యం కొనుగోలు

నవతెలంగాణ-కామారెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ చివరి దశకు వచ్చిందని, నాలుగు రోజుల్లో పూర్తవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం బీబీపేట్ మండలంలోని ఉప్పరిపల్లి , యాడారం, ఇస్సానగర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను, ధాన్యం కుప్పలను, తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులను పలకరించి కొనుగోలు కేంద్రాలలో ఏమైనా ఇబ్బందులున్నాయా? ధాన్యానికి ఏమైనా తరుగు తీస్తున్నారా అని రైతులను ప్రశ్నించగా, అలాంటిదేమీలేదని సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లారీల తాజా స్థితిని మానిటరింగ్ చేసుకుంటూ కేంద్రాలను అవసరమైన లారీలను పంపి మిల్లులకు ధాన్యం చేరవేస్తున్నామన్నారు. ఇంకా 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మిగిలి ఉందన్నారు. ప్రధానంగా బీబీపేట్, బిక్నూర్ , దోమకొండ మండలాలలో ధాన్యం రాసులు ఎక్కువగా ఉన్నాయని, అధికారులను అప్రమత్తం చేస్తూ నాలుగైదు రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు. వర్షాలు పడే సూచనలున్నందున రాత్రి పొద్దుపోయేవరకు కూడా ధాన్యం సేకరణ వేగవంతంగా చేయాలనీ నిర్వాహకులకు సూచించారు. కేంద్రాలలో తూకం వేసి ఉంచిన ధాన్యపు బస్తాలను వెంటనే లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలన్నారు. కల్లాలలో ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేసి అవసరమైన లారీలను తెప్పించుకొని ధాన్యం లోడ్ చేసి మిల్లులకు పంపాలని, ఎటువంటి జాప్యానికి తావివ్వద్దని అన్నారు. వాతావరణ పరిస్థితుల పట్ల రైతులకు ఎప్పటికప్పుడు సమాచారమందిస్తూ అప్రమత్తం చేయాలని, ధాన్యం తడవకుండా వారు తగు జాగ్రత్తలు తీసుకుంటారని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా అన్ లోడింగ్ పాయింట్లను ఎక్కువ పెట్టుకొని వచ్చిన లారీలు వేచి ఉండకుండా త్వరితగతిన దించుకొని తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపాలన్నారు. కాగా జిల్లాలో ఇప్పటి వరకు 50 వేల మంది రైతుల నుండి రూ. 642 కోట్ల విలువ గల 2,91,475 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో రూ. 571 కోట్లు జమ చేశామన్నారు. 288 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయిందని, మరో 62 కేంద్రాలు కొనసాగుతున్నాయని కలెక్టర్ వివరించారు.

మురుగు తొలగించండి

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలో మురికి కాలువలో చెత్తా చెదారం పేరుకుపోయి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని మురుగు తొలగించాలని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమ్మద్ ఫతియోద్దీన్ శుక్రవారం ఎంపీఓ అబ్బ గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ అయినప్పటికిని మురికి కాల్వల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో వర్షపు నీళ్ళు నిండి రోడ్లపై మురికి ప్రవహించి దోమలు వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడతారు అన్నారు. మండల కేంద్రంలోని వారం సంత కల్లు దుకాణం, కొత్త దుర్గయ్య కిరాణా షాప్ వెనుక చెత్తాచెదరం పేరుకపోయిందన్నారు. ఇప్పటివరకు చెత్త తొలగించిన నాథుడు లేరన్నారు. చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన లేచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రత్యేక అధికారులు పట్టించుకోలేదన్నారు.

అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలోని మురికి కాలువల్లో చెత్త పేరుకు పోయిందన్నారు. రోజువారీగా ఆసుపత్రికి వచ్చే రోగులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామంలో ప్రధాన మురికి కాలువలు ఉన్నటువంటి చెత్తచెదారని వెంటనే తొలగించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
శనివారం | మే 25, 2024 | www.navatelangana.com

వాహనాల వేలం


వేలం నిర్వహిస్తున్న ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్

నవతెలంగాణ-ఆర్మూర్
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ జిల్లా ఉత్తర్వుల ప్రకారం శుక్రవారం పట్టణ ఎక్సైజ్ కార్యాలయంలో మూడు ద్విచక్ర వాహనాలను వేలం వేసినట్టు ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్ తెలిపారు. ఈ వేలంపాటలో పదిమంది పాల్గొన్నారని, మొత్తం 88, 900 వచ్చాయని, వేలం ద్వారా వచ్చిన డబ్బును ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ వేలంలో జిల్లా ప్రొహిబిషన్ అధికారి మల్లారెడ్డి, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలిఫోర్నియాలో ప్రశాంత్ రెడ్డిని కలిసిన ఎన్నారై టీం సభ్యులు


ఎమ్మెల్యేను కలిసిన్న ఎన్నారై టీం సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
అమెరికా పర్యటనలో భాగంగా శుక్రవారం కాలిఫోర్నియా లోని ఫ్రీ మౌంట్ చేరుకున్న మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని స్థానిక బీఆర్ఎస్ ఎన్నారై టీం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. బాల్కొండ నియోజకవర్గం నుండి మూడవసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనందుకు ప్రశాంత్ రెడ్డిని ఎన్ఆర్ఐ టీం సభ్యులు అభినందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయ పరిస్థితులపై, పార్టీ కార్యక్రమాల గురించి ప్రశాంత్ రెడ్డిని వారు అడిగి తెలుసుకున్నారు.

ఆనాడు బలిదేవత.. నేడు తెలంగాణ తల్లి ఎట్లయింది.?

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ


మాట్లడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
తెలంగాణ బలిదేవత సోనియమ్మ తెలంగాణ తల్లి ఎట్లయింది...అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆనాడు తెలంగాణ బలిదేవత సోనియమ్మ అని చెప్పిన రేవంత్, ఈనాడు తెలంగాణ తల్లి ఎట్ల అయ్యిందని, 1200 మందిని బలి తీసుకున్న బలి దేవతను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవనికి ఎట్లా ఆహ్వానిస్తున్నారో రేవంత్ సమాధానం చెప్పాలని అన్నారు. తెలంగాణ కోసం ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తుంటే తల్లితండ్రుల కడుపుకోత చూడలేక తెలంగాణ చిన్నమ్మగా పిలుచుకునే సుష్మస్వరాజ్, పార్లమెంట్‌లో గొంతెత్తి తెలంగాణ బిడ్డలు పడుతున్న గోసను పార్లమెంట్‌లో వినిపించి, ఏ ఒక్కరు తెలంగాణ కోసం బలి కావొద్దు అని, ప్రతేక తెలంగాణ రాష్ట్రానికి బిజెపి పూర్తి మద్దతు పలికిందని అన్నారు. ఆనాడు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఉద్యమాన్ని అణచివేయాలని చూశారని, ఆంధ్ర నాయకులకు అమ్ముడుపోయి, తెలంగాణ బిడ్డల ప్రాణాలు పోతుంటే పదవే ముఖ్యం అని గోడమీద పిల్లిలా వ్యవహరించిన ఘనత కాంగ్రెస్ నాయకులదని దుయ్యబట్టారు. తెలంగాణ సాధించడంలో తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ నాయకులు చేసింది శున్యం అని అన్నారు. తెలంగాణ పేరు చెప్పి కేసీఆర్ 10ఏళ్ళు దోచుకుంటే ఇప్పుడు మన రేవేంతన్న ఆరు గ్యారంటీలు 420హామీలతో అధికారంలోకి వచ్చి తెలంగాణను ఇంకా అప్పుల కుప్పచేసి ఉన్న ప్రభుత్వ ఆస్తులను అమ్మే పనిలో ఉన్నాడని విమర్శించారు. తెలంగాణ సొమ్మంతా ఢిల్లీకి దొచిపెడుతున్నాడని మండిపడ్డారు. నగరంలో నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పాత కలెక్టర్ గ్రౌండ్‌లో స్పోర్ట్స్ స్టేడియం నిర్మిస్తే జిల్లా క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగ పడుతోందని అన్నారు. నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు చేయాలని అన్నారు. తదితర అంశాలపైన కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు వినతి పత్రం అందజేశామని, ఈ ఎన్నికల కోడ్ అనంతరం వాటిని పరిష్కరించడానికి సహకరిస్తానని అన్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, బీజేపీ కార్పొరేటర్స్ మల్లేష్ యాదవ్, సుంకరి నారాయణ, మాస్టర్ శంకర్, ముత్యాలు, ఎర్రం సుధీర్, బీజేపీ నాయకులు గడ్డం రాజు, ఇల్లందుల ప్రభాకర్, ఇప్పకయల కిషోర్, బైకన్ మధు, పంచరెడ్డి శ్రీధర్, బద్దం కిషన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యదర్శి పై విచారణ

- విచారణకు హాజరు కానీ కార్యదర్శి


తనిఖీ చేస్తున్న డీఎల్పీఓ శివకృష్ణ

నవతెలంగాణ-బాల్కొండ
మండల కేంద్రంలో గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి సల్లగంటి నర్సయ్య 2022-23లో నూతన భవన నిర్మాణాలకు అక్రమ అనుమతులు, పన్నుల దుర్వినియోగం చేశాడని మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ వసీం ఇటీవల డిపిఓకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై డిపిఓ స్పందిస్తూ విచారణకు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం డీఎల్పీఓ శివకృష్ణ బాల్కొండ గ్రామపంచాయతీలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డీఎల్పీఓ మాట్లాడుతూ ఫిర్యాదుదారుడు అబ్దుల్ వసీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామ పంచాయతీలో ఉన్న 2002-23లో జరిగిన భవన నిర్మాణాల అనుమతుల రికార్డులను పరిశీలించామని తెలిపారు. విచారణకు గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి సల్లగంటి నర్సయ్య అనారోగ్యం కారణంగా హాజరు కాలేదన్నారు. పూర్తి రికార్డులు పరిశీలించిన అనంతరం డిపిఓకు నివేదిక పంపిస్తామని డిఎల్‌పిఓ తెలిపారు. విచారణలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న శేర్ల ప్రశాంత్

నవతెలంగాణ-ముప్కాల్
మండల కేంద్రంలో దులగుట్ట వద్ద నూతనంగా నిర్మితమౌతున్న అమ్మవారి ఆలయం (శుక్రవారం దేవుని గుడి) కోరకు ముప్కాల్ వాస్తవ్యులైన శేర్ల ప్రశాంత్ తనవంతు సాయం (విరాళం) గా రూ.10 వేల రూపాయల'ను ఆలయ ట్రస్టు సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు సభ్యులు విరాళం అందజేసిన ప్రశాంత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దాతలు ఆలయ అభివృద్ధి కోసం ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు కంచు విజయ్, కంచు గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోజువారి కూలి రూ.600 ఇవ్వాలి

- అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం


కమ్మర్‌పల్లి: కూలీలతో మాట్లాడుతున్న భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు


రెంజల్ ...పనులు చేస్తున్న కూలీలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు రోజువారిగా రూ.600 కూలి ఇవ్వాలని భారత ప్రగతిశీల రైతు సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సారా సురేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కోన సముందర్ గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సారా సురేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు రోజువారిగా రూ.600 వందలు ఇవ్వాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి రూ.20వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెట్లకు నెలకు రూ.10వేలు ఇవ్వాలని, ప్రతి కూలీకి గుర్తింపు కార్డు ఇవ్వడంతోపాటు ప్రతి మనిషికి 200 రోజులు పని కల్పించాలన్నారు. ప్రమాద బీమా ప్రభుత్వమే చెల్లించి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనికి వచ్చే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు ఇవ్వాలని కోరారు. 2005లో ఇచ్చిన జాబ్ కార్డులు తప్ప ఇంతవరకు కొత్త జాబు కార్డులు ఇవ్వలేదని, ఒక్కొక్క కార్డు మీద ఆరుగురు ఏడుగురు ఉన్నారని ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాలను ఎండగడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కూలీలంతా సంఘటితం అవ్వాలన్నారు.

చురుకుగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు..

రెంజల్ : మండలంలోని నీలా గ్రామంలోని చెరువులో ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన పనులలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని పనులను కొనసాగిస్తున్నారు. చెరువులు కూడికతీతతో పాటు సారవంతమైన మట్టిని తమ పంట పొలాలకు తరలించడానికి రైతులు ముందుకు రావడంతో పనులు చకచకా కొనసాగుతున్నాయని క్షేత్ర సహాయకుడు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం సుమారు 400పై కూలీలు పనులను చేపట్టగా సుమారు నాలుగు నుంచి 5ట్రాక్టర్ల మట్టిని తమ పంట పొలాల్లో తరలించడం విశేషం. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు కూలీలకు తగిన వేతనాన్ని చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధి కూలీలు కోరుతున్నాను.

యూనిఫామ్స్, పుస్తకాలు సకాలంలో అందించాలి : ఎస్ఎఫ్ఐ



వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ యూనిఫామ్స్, పుస్తకాలు సకాలంలో అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు పోషమైన మహేష్ మాట్లాడుతూ త్వరలో 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దాదాపు లక్షకు పైగా విద్యార్థులు, నూతనంగా అడ్మిషన్ తీసుకునే విద్యార్థులందరికీ సకాలంలో పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్స్, నోట్ బుక్స్‌ను సకాలంలో అందించేలా కృషి చేయాలని అన్నారు. గత సంవత్సరం చాలా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ పూర్తి స్థాయిలో చేరకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం గత సంవత్సరం ఎదురైన ఇబ్బందులు లేకుండా సకాలంలో యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు అందించే రకంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు గణేష్, నగర కమిటీ నాయకులు వేణుగోపాల చారి, నగర నాయకులు మారుతి, ఆశీర్వాదం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రెచ్చిపోయిన ఊరకుక్కలు

- కుక్కల దాడిలో 8 మందికి తీవ్ర గాయాలు


గాయపడ్డ మహిళ

నవతెలంగాణ-ఎడపల్లి
కుర్నపల్లి గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా కుక్కలు గుంపులు గుంపులు ఉండడమే కాకుండా చిన్నారులపై, పెద్దలపై కుక్కలు ఎగబడి తీవ్ర గాయాలు చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన చెందుతు న్నారు. కుర్నాపల్లిలో కుక్కలు దాడి చేయడంతో మహిళలు, చిన్నారులు తీవ్ర గాయాలు పాలయ్యారు. ఊర కుక్కలతో గ్రామస్తులు,. మహిళలు, చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కల బెడద నివారణకు, సబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నూతన నేరన్యాయ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు


పాల్గొన్న పోలీసు సిబ్బంది

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ
నూతన నేరన్యాయ చట్టాల మీద పోలీసు సిబ్బంది అవగాహన పెంచుకోవాలని అదనపు డిసిపి (అడ్మిన్) - వెల్లడించారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్లో నూతన నేర- న్యాయ చట్టాల మీద పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి కోటేశ్వర్‌రావు (అడ్మిన్) మాట్లాడుతూ.. జులై 1 నుండి భారత ప్రభుత్వ నూతన నేర న్యాయ చట్టాలు-2023 అమలులోకి రానున్న తరుణంలో పలుకేసుల దర్యాప్తు, విచారణలో పాటించవలసిన నూతన విధానాల మీద సిబ్బందికి అవగాహన కల్పించేందుకు, భారతీయ న్యాయ సన్నిహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్య అధినియంలకు సంబంధించిన చట్టాలు, న్యాయ శాస్త్ర గ్రంధాల్లో గల అంశాల గురించి క్షణ్ణంగా తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం పవర్ పాయింటు ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి ఎస్. శ్రీనివాస్ రావు, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ జి. శ్రీనివాస్ రాజు, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ కోర్టు కానిస్టేబుల్స్, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పూర్తికాగానే ఉపాధి అవకాశాలు

- ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి

నవతెలంగాణ-జక్రాన్ పల్లి
తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్ పూర్తి కాగానే ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి శుక్రవారం అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ ఆదర్శ కళాశాలలో చేరి ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కళాశాలలో ఇంటర్‌లో చేరే విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి సీనియర్ ఉపాధ్యాయులతో ఉత్తమ బోధనను అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఐఐటీ, జేఈఈ, నీట్, టీయస్-ఈఏపిసెట్, సాంకేతిక పరిజ్ఞానం కోసం టాలీ, అకౌంటింగ్, ఎమ్మెస్-ఆఫీస్, కమ్యూనికేటివ్ ఇంగ్లీష్‌పై ప్రత్యేక సమయం కేటాయించి బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలో చేరిన విదార్థులు ఒకేషనల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా Apparel madeups (assistant fashion designer), IT & ITES (data entry operator-texturing) ఏదో ఒక కోర్సులో చేరి ఇంటర్ పూర్తి కాగానే ఉపాధి అవకాశాలను పొందే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలోగల క్రీడా మైదానంలో హ్యాండ్ బాల్, వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ, షటిల్ -బాడ్మింటన్ వంటి ఆటల్లో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడి ద్వారా తర్ఫీదు ఇస్తారని తెలిపారు. కావున ఆసక్తి కల విద్యార్థులు ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థులు వారి మొబైల్ ఫోన్ నుండి లేదా దగ్గరలో కల మీసేవ ద్వారా www.tsmodelschools.in అనే లింక్ ద్వారా ఎటువంటి రుసుం లేకుండానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, పూర్తి వివరాల కొరకు 9490771237 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

నల్లమలగిరి ప్రసాద్ ఆశయాలు కొనసాగిస్తాం

- సీపీఐ



నిజామాబాద్‌సిటీ : నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ కోటగిరి
నల్లమలగిరి ప్రసాద్ ఆశయాలు కొనసాగిస్తాం అని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.ఓమయ్య అన్నారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో నల్లమల్ల గిరి ప్రసాద్ 27వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో జన్మంచిన ఆయన ఉన్నత చదువులు చదివి ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షతులై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం నవాబు భూస్వాములు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి నిజాం నవాబు సైన్యం జరిపిన కాల్పుల్లో తుపాకి తూటాలకు ఎదురొడ్డిన నాయకుడని అన్నారు. ఆయనను ఆ ప్రాంత గిరిజనులు నాటు వైద్యం చేసి బతికించుకున్నారని అన్నారు. గిరి ప్రసాద్ గిరిజనుల సమస్యలపై నిరంతరం పోరాడిన మహానాయకుడు అని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ సహాయ కార్యదర్శిగా ఖమ్మం శాసనసభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా వివిధ హోదాల్లో నిరంతరం ప్రజల కోసం పనిచేసిన నాయకుడని అన్నారు. సోషలిజం ద్వారా మాత్రమే ప్రజలకు సమానత్వం దొరుకుతుందని, నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు పనిచేసిన నాయకుడని అన్నారు. సిపిఐ శ్రేణులమంతా ఆయన అడుగుజాడల్లో నడవడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు పి. నర్సింగరావు, రఘురాం నాయక్, కండ్లకోయ గంగాధర్, సఖి సురేష్, ఇమ్రాన్ అలీ, భానుచందర్, అంజలి, ప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: మండల కేంద్రంలో నల్లమల గిరిప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గిరిప్రసాద్‌పై అనేక కేసులు నమోదు చేసి జైలుకు పంపారన్నారు. ఆయన సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా, సిపిఐ జాతీయ కార్యదర్శిగా, జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి ఎన్నికయ్యారని అన్నారు. శాసనసభ్యుడుగా రాజ్యసభ సభ్యుడిగా ప్రజలకు సేవలు అందించాడని తెలిపారు. ఆయన కోరుకున్న సమ సమాజం కోసం కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు కార్యక్రమంలో సిపిఐ కోటగిరి మండల కార్యదర్శి ఏ.విటల్ గౌడ్, మండల నాయకులు నల్ల గంగాధర్, బర్ల. సునీల్ కుమార్, భూడాల రాములు, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బాధితురాలికి రక్తదానం


రక్తదానంచేసి బాధితురాలిని పరామర్శిస్తున్న సురేష్

నవతెలంగాణ-భీంగల్
మండలంలోని పురానిపేట గ్రామానికి చెందిన గంగుకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ధైడి సురేష్ రక్తాన్ని ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో ఆర్మూర్‌లోని జెనీవా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితురాలికి అత్యవసరంగా ఏబీ+వీఇ గ్రూపు రక్తం అవసరం అవడంతో విషయాన్ని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సురేష్ రక్తాన్ని దానం చేశారు. అనంతరం బాధితురాలిని పరామర్శించారు.

వివాహవార్షికోత్సవం వేళ.. రక్తదానం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రం అశోక్ నగర్ కాలనీ చెందిన పులారి సుజిత్ కుమార్-ఉమారాణి దంపతులు ఆదర్శంగా నిలిచారు. వారి వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని ఐదేండ్లుగా రక్తదానం చేస్తున్నట్టు తెలిపారు. తాజాగా శుక్రవారం రక్తదానం చేశారు. నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు. సమాజంలో రక్తదానం పట్ల ఇంకా అపోహలు తొలగిపోవడం జరగలేదని రక్తదానం చేయడానికి చాలామంది ముందుకు రావడంలేదని రక్తదానం చేయడం వల్ల ఎలాంటి బలహీనతలు అనారోగ్య సమస్యలు ఏర్పడడం జరగని అన్నారు.


రక్తదానం చేస్తున్న దంపతులు

సొసైటీలను సందర్శించిన ఏవో

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాలను శుక్రవారం వ్యవసాయ అధికారి ప్రజాపతి పరిశీలించారు. సోసైటీలలో ఎరువులు, విత్తనాల స్టాక్ వివరాలు రికార్డు బుక్స్ లను పరిశీలించారు. ఈ పాస్ మిషిన్, ఆధార్ కార్డు ఆధారంగా ఎరువులను అమ్మాలని సూచించారు. విత్తనాలు రైతులకు అమ్మినప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయలని తెలిపారు. శుక్రవారం మండలం లోని పద్మాజివాడి ఉత్నూర్ సోసైటీలను సందర్శించినట్లు తెలిపారు. మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి-1, అడ్లూర్ ఎల్లారెడ్డి 2 కుప్రియల్ గ్రామాల్లో వరికొనుగోలు కేంద్రలు కొనసాగుతున్నట్టు తెలిపారు.



అభివృద్ధిపై మాటల యుద్ధం

- హాట్‌హాట్‌గా

భిక్కనూర్ మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ గాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సభ్యుల మాటలయుద్ధంతో వేడెక్కింది. ముందుగా ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు చేసిన పనులు, భవిష్యత్తులో చేయవలసిన పనులు, ప్రభుత్వం ప్రారంభించిన పథకాలపై సమావేశంలో వివరించారు. అనంతరం గ్రామాలలో నెలకొన్న రెవెన్యూ, ధాన్యం కొనుగోలు, విద్యుత్ సమస్యలు, మిషన్ భగీరథ సమస్యలను పరిష్కరించాలని ఎంపీటీసీలు అధికారులకు తెలుపగా, ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులకు తెలిపారు. ఎన్నికల కోడ్ సమయంలో ప్రశాంతంగా ముగుస్తుందనుకున్న సర్వసభ్య సమావేశం ముగింపు సమయం వచ్చేసరికి ఒక్కసారిగా వేడెక్కింది. సమావేశంలో ప్రశాంతంగా ఉన్న ప్రజా ప్రతినిధుల మధ్య మాటల యుద్ధం జరిగింది.

అధికారులు మాట్లాడిన తర్వాత రామేశ్వర్‌పల్లి ఎంపీటీసీ మద్ది చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో భిక్కనూరు పట్టణం నుంచి రామేశ్వర్‌పల్లి, తిప్పాపూర్ మీదుగా రాజంపేట్ వరకు బీటీ రోడ్డు మంజూరు చేసినందుకు, ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో కూడా పంట నష్టపోయిన రైతులకు పదివేల రూపాయలు నష్టపరిహారం చెల్లించిందని రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు ధన్యవాదాలు తెలియజేశారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో రైతులను ఆదుకోలేదని, ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో కూడా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించిందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ లోపు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని చేయని పక్షంలో రాజకీయ సన్యాసం తీసుకుంటానని వివరిస్తున్న సమయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ సాయి రెడ్డి, రామేశ్వర్‌పల్లి సొసైటీ చైర్మన్ భూమ్‌రెడ్డి ఒక్కసారిగా లేచి ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ఏ విధంగా మాట్లాడుతారని, సమావేశం ప్రారంభం కాకముందు ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకొని మాట్లాడాలని తెలియజేసి ముగింపు సమయం వచ్చేసరికి ఎన్నికల కోడ్‌ను ఎలా ఉల్లంఘించి మాట్లాడ తారని ప్రశ్నించారు.


సర్వసభ్య సమావేశంలో సభ్యుల మధ్య వాగ్వాదం

బీటీ రోడ్డు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది ఏమీ లేదని సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి తెలిపారు. అనంతరం ఎంపీటీసీ చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, అభివృద్ధి పనులను వివరించామే తప్ప ఎక్కడ కూడా ఎన్నికల కోడ్ ఉల్లగించలేదని, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినట్లు శిలాఫలకాలు ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని విమర్శించారు. అధికార ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల యుద్ధం ఒక్కసారిగా వేడెక్కడంతో సర్వసభ్య సమావేశం రణరంగంగా మారింది.

అనంతరం ఎంపీపీ గాల్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కలుగా చేసుకొని ప్రజా ప్రతినిధులు శాంతియుతంగా సమావేశాన్ని నిర్వహించుకో వాలని, ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకొని మాట్లాడాలని అధికార ప్రతిపక్ష పార్టీలను శాంతింపజేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజా సమస్యలపై మరోసారి సమావేశాన్ని నిర్వహించుకుం దామని ఎంపీడీవో తెలియజేయడంతో ప్రజా ప్రతినిధులు శాంతించి సమావేశాన్ని ముగించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదగిరి, డిసిసిబి డైరెక్టర్ కృష్ణగౌడ్, సొసైటీ చైర్మన్లు, మండల ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏ రకమైన సన్న వడ్లకు బోనస్ చెల్లిస్తారు?

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం సన్న వడ్లకే 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని మాట మార్చడం సరికాదని సొసైటీ చైర్మన్లు భూమ్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజాగౌడ్ తెలిపారు. ఎన్నికల ముందు ఒక మాట గెలిచిన తర్వాత మరో మాట చెప్పి రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకే 500 రూపాయలు చెల్లిస్తానని చెప్పిందని, ఏ రకమైన సన్నవడ్లకు 500 రూపాయలు చెల్లిస్తారో ముందే తెలియజేయాలని ఎద్దేవ చేశారు. తీరా రైతులు సన్న వడ్లు పండించిన తర్వాత మరోసారి మాట మార్చి కాదు కుదరదు అంటే రైతులే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గూటపాటం చెబుతారని హెచ్చరించారు.

జేసీబీతో ఉపాధి పనులు

- ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని మాగి గ్రామంలో ఉపాధి హామీ పనులను మనుషులతో కాకుండా జెసిబి సహాయంతో పని చేయించారని స్థానికులు ఆరోపించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాగి ఫీల్డ్ అసిస్టెంట్ ఒక గ్రూప్ మెంబెర్స్ అందరిని ఒప్పించి జెసిబితో మొరం తవ్వకాలు జరిపినట్టు స్థానికులు తెలిపారు. ఇట్టి విషయంపై ఎంపీడీవోకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

కోరం లేక మండల సభ వాయిదా


సభ్యుల గైర్హాజరుతో ఖాళీగా ఉన్న కుర్చీలు

నవతెలంగాణ-జుక్కల్

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి యశోద సుర్నార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సి మండల సభకు వివిధ శాఖల అధికారులు హాజరైనప్పటికీ సభ్యుల కోరం లేక వాయిదా వేసినట్టు ఎంపిడివో బి.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీనివాస్ మాట్లాడుతూ.. కోరం సభ్యులు ముగ్గురు మాత్రమే సభకు హాజరైయ్యారని తెలిపారు. చిట్ట చివరి మండల సభ కావడం కావడతో రాలేక పోయారని కొంత మంది ఎంపిటిసిలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి, ఎంపిడివో, ఎంపివో యాదగిరి, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కుస్తీపోటీలు


బహుమతి అందజేత

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలోని రథం గల్లీలో గల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రథోత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్నదానం, కుస్తీ పోటీలు నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ అన్నదాన దాతగా వ్యవహరించగా, ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు రథోత్సవానికి రంగుల దాతగా, మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే కుస్తీ పోటీలకు బహుమతుల దాతగా నిలిచారు. పలువురు నాయకులు సైతం వేడుకల్లో భాగంగా దాతలుగా నిలవగా.. వారందరికీ ఆలయ కమిటీ చైర్మన్ శాలువతో సత్కరించారు.

కుటుంబ కలహాలతో భర్త ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి


రాజేందర్

కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఉరేసుకొని భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రామారెడ్డి గ్రామానికి చెందిన గాదం రాజేందర్ (35) గురువారం రాత్రి భార్య సుజాతతో గొడవ జరిగింది. మనస్తాపానికి గురైన ఆయన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి బాలవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై విజయ్ కొండ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా బద్ది పోచమ్మ వార్షికోత్సవం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని బద్దిపోచమ్మ ఆలయ 13వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 3 గంటలకు గౌరీ గణపతి పూజ పుణ్యవచనం, నవగ్రహపూజ, అభిషేకం, యజ్ఞం, పూర్ణహుతి, కుంకుమ పూజ, శాంతి పూజ, ధూప దీప నైవేద్యం, శాంతి కళ్యాణం, ఒడి బియ్యం, బోనాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం దేవి పూజ,మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం బోనాల గృహప్రవేశం, ఈనెల 26న అమ్మవారి శాంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రామ ప్రజలు, భక్తులు తెలిపారు.

ఐలాపూర్‌లో ఎడ్లబండ్ల ఊరేగింపు


ఎడ్ల ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఐలాపూర్ గ్రామంలో గ్రామస్తులు దుర్గమ్మ తల్లికి ఎడ్లబండ్లను ఊరేగింపు శుక్రవారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీ, ఐలాపూర్ గ్రామంలోని దుర్గమ్మ ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమై రెండవ రోజు గ్రామస్తులు ఎడ్లబండ్లను దుర్గమ్మ ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదర్శనలు చేయించారు. అనంతరం ఓడిబియ్యం టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. పిల్ల పాపలను సల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.

మహిళా గ్రామ సంఘాల ఆడిట్

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో శుక్రవారం మహిళా సంఘాలతో నడుస్తున్న గ్రామ సంఘాల పుస్తకాలను కరీంనగర్ జిల్లాకు చెందిన సీఏ బృందంతో ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ సమక్షంలో ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం ఏప్రిల్ నుండి ప్రస్తుత సంవత్సరం మార్చి వరకు జరిగిన ఆర్థిక లావాదేవీలు, పుస్తకాలను తనిఖీ చేశారు. పుస్తకాలు రాస్తున్న వివో ఏలు, సీసీల సమస్యలను ఆడిట్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్లు రవిరాజ్, కిరణ్, పవన్, మండల సమైక్య అధ్యక్షురాలు రాజమణి, కార్యదర్శి విజయ, కోశాధికారి లక్ష్మీ, అకౌంటెంట్ అన్నపూర్ణ, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్, రాము, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

వికలాంగులకు ఫిజియోథెరపీ

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని భవిత సెంటర్లో శుక్రవారం దివ్యాంగులకు చిన్నారులకు వైద్య నిపుణులు సాయికిరణ్ గౌడ్ ఫిజియోథెరపీ చేశారు. మండలంలో ఆయా గ్రామాల నుంచి దివ్యాంగులు భవిత సెంటర్‌కు తరలివచ్చారు. 5గురు చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం భవిత సెంటర్లో ఫిజియోథెరపీ నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులు సూచించిన వ్యాయామాలు ప్రతిరోజు పాటించినట్లయితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు శ్యామల, అశ్విని, ఆశ వర్కర్లు, చిన్నారులు ఉన్నారు.

కొనసాగుతున్న అఖండ హరినామ సప్త


అఖండ హరినామసప్తలో పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని నాగ్లూర్ గ్రామంలో లక్ష్మణ్ మహారాజ్ ఆధ్వర్యంలో అఖండ హరినామ సప్త: శుక్రవారంతో 7వ రోజుకు చేరింది. గత శనివారం ప్రారంభం కాగా శుక్రవారం 7వరోజు గాత పూజ నిర్వహించినట్టు తెలిపారు. నేడు గోపాలకాలువలు కాలకీర్తనతో సప్త కార్యక్రమం ముగుస్తుందని గ్రామస్తులు తెలిపారు.

సెంట్రల్ సెక్రటేరియట్ టీమ్‌కు సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి గ్రామపంచాయతీలో సెంట్రల్ సెక్రటేరియట్ టీం సందర్శించిన విషయం విధితమే. గ్రామంలో నాలుగు రోజులపాటు సందర్శించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మౌలిక వసతుల వివరాలను గ్రామస్తుల నుంచి సేకరించి నివేదిక ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ నాలుగు రోజులు వివిధ డిపార్మెంట్ల వారి నుంచి సేకరించిన పూర్తి వివరాలు కలెక్టరేట్‌కు సైతం అందజేశారు. సెంట్రల్ టీం వారి కార్యక్రమాలు పూర్తిచేసుకుని తిరిగి కలెక్టరేట్ కు వెళ్లే ముందు వారిని ఎంపీడీవో సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శాలువలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ సురేందర్ రెడ్డి, ఏపీవో మధు, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


టీం సభ్యులను సన్మానిస్తున్న అధికారులు

ధాన్యం దించుకుంటేనే కొనుగోళ్లు పూర్తి

- జిల్లా అదనపు కలెక్టర్

చంద్రమోహన్

నవతెలంగాణ-భిక్కనూర్

రైస్ మిల్లులలో త్వరగా ధాన్యం దించుకుంటేనే కొనుగోళ్ల ప్రక్రియ పూర్తవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ రైస్ మిల్లర్లకు సూచించారు. శుక్రవారం మండలంలో ఉన్న సిద్ధ రామేశ్వర రైస్ మిల్, సప్తగిరి రైస్ మిల్ యజమానులకు ప్రతిరోజు 10 నుండి 15 లారీల ధాన్యం దించుకోవాలని, మిల్లులలో లారీలు వేచి ఉంచకుండా తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపించాలని తెలిపారు. కొనుగోళ్ల ప్రక్రియ లో మరో 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడంతో ముగుస్తుందని, శుక్రవారం ఒక్కరోజు 208 లారీలు సమకూర్చి కొనుగోలు కేంద్ర ద్వారా 512 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్టు తెలిపారు. పెద్ద మల్లారెడ్డి, దోమకొండ మండలంలోని ముత్యంపేటలో ఉన్న రైస్ మిల్లులను పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందంతో కలిసి పరిశీలించారు. దోమకొండ, భిక్కనూర్, బిబిపేట్, సదాశివ నగర్, కామారెడ్డి మండలాలలో దాన్యం ఉందని కేంద్రాల నిర్వహకులు, హమాలీల సహకారంతో తెల్లవారుజా మునుండే ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని, మరో నాలుగు రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు.


ధాన్యం కొనుగోలు పరిశీలించి సూచనలిస్తున్న అదనపు కలెక్టర్

భూముల కబ్జా అరికట్టాలి

- ప్రజల సమస్యలు పరిష్కరించాలి
- మండల సర్వసభ్య సమావేశంలో అధికారులకు సూచనలు

నవతెలంగాణ-దోమకొండ

కొనుగోలు కేంద్రాలు కల్లాలలో ఉన్న ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని,గ్రామాలలో ని ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలనీ ఎంపిపి కానుగంటి శారద అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో. ఎంపిపి కానుగంటి శారద అధ్యక్షతన నిర్వహించిన సాధారణ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాలలో ని చెరువు లు, కుంటలు కబ్జా కు గురైతున్నాయని, వాటిని సర్వే చేసి హద్దులు వేసి, కబ్జా చేసిన వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో ని భూ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలనీ, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారని, మండలం లో ని ఆయా గ్రామాలలో గ్రామ పంచాయతీ నిబంధనలు పాటించకుండా ఓనర్ షిప్ యాజమాన్యం ధ్రువీకరణ పత్రం పంచాయతీ అధికారులు ఇస్తున్నారని జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్,ఎంపీటీసీ వెంకట లక్ష్మి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రామా లలోని ఉపాధిహామీ ద్వారా కొంత మంది కూలీలకు పని కల్పించుతున్నారని, దరఖాస్తు చేసుకున్న కూలీలకు జాబ్ కార్డ్ ఇవ్వడం లేదన్నరు. ఉపాధి కూలీ లకు తక్కువ గా డబ్బులు వస్తున్నాయాని, కొంత మంది కూలీ లకు డబ్బులు రావడం లేదని ఎంపీటీసీ అధికారులకు తెలిపారు. సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపిపి బాపురెడ్డి, ఎంపిడివో రమేశ్, తహశీల్దార్ సంజయ్ రావు, ఎంపివో తిరుపతి రెడ్డి , ఎంపీటీసీలు ఫిరంగి రాజేశ్వర్, కడారీ రమేశ్ కుమార్, నిమ్మ శంకర్, ఆశాని జ్యోతి, వెంకట లక్ష్మి, దోర్నాల లక్ష్మి, కొ ఆప్షన్ సభ్యులు షమ్మీ ముత్యంపేట్ సొసైటీ చైర్మన్ తిరుపతి గౌడ్, ఇరిగేషన్ డి ఈ అర్చనా మెడికల్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, భాను ప్రియా, ఏఉ పవన్ , ఏఈలు ప్రదీప్ కూమార్, బాల కృష్ణ , శీరిష , ఎపియం రాజు, ఏ పి ఓ రజని , ఫారెస్ట్ రేంజ్ అదనపు అధికారి రమేశ్ , ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు , పంచాయతీ కార్యదర్శులు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


అధికారులకు పలు సూచనలిస్తున్న ప్రజాప్రతినిధులు

నిబంధనల ప్రకారమే ఫీజు వసూలు చేయాలి

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుకు లోబడి మాత్రమే అడ్మిషన్ ఫీజులు వసూలు చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ చరణ్ అన్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి నగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇంటర్ అడ్మిషన్ ప్రక్రియను విద్యార్థులకు సులువుగా ఉండే విధంగా ఆన్‌లైన్‌లో చేపట్టాలన్నారు. అలాగే ప్రైవేటు స్కూళ్లలో విచ్చలవిడిగా వసూలు చేస్తున్న ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల పాలిట పెను భారంగా మారిందని కార్పొరేట్ పేరిట గాని ప్రైవేటీకరణ పేరిట గాని విద్యను వ్యాపారం వ్యాపారంగా మార్చాలని యోచిస్తే దీన్ని ఏబీవీపీ అసలు సహించదు అన్నారు. ఒకవేళ అదే చేస్తే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూల్ లపై ఉద్యమిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రోహిత్, జిల్లా హాస్టల్స్ కన్వీనర్ ఖలీల్, కార్యకర్తలు, అల్తాఫ్, రాజు, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

నవతెలంగాణ-పిట్లం



మండల కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ కోశాధికారి కాశిరెడ్డి మాట్లాడుతూ నేత్ర వైద్యులు భాస్కర్ రెడ్డి 75 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించగా ఐదుగురికి మోతి బిందు ఉన్నట్లు నిర్ధారించి వారికి ఆపరేషన్ నిమిత్తం బోధన్ కంటి ఆస్పత్రికి పంపించారు. పోస్ట్ ఆపరేషన్ నిమిత్తం 15 గుర్తించినట్టు తెలిపారు. దృష్టిలోపాలు గల 22 మంది వృద్ధులకు కంటి అద్దాల నిమిత్తం రెఫర్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు సంతోష్ సెట్ , వైద్యాధికారి శివకుమార్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండవ వార్డులో స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో రెండవ వార్డు పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రత్యేక పారిశుధ్య పనులు శుక్రవారం చేపట్టారు. మున్సిపల్ కౌన్సిలర్ సంగీతా ఖాందేష్ పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం, సంతోష్, రాజు, నరేశ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మురుగుకాలువల్లో పరిశుభ్ర పనులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నిజామాబాద్
శనివారం | మే 25, 2024 | www.navatelangana.com

డ్రైనేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పురపాలక సంఘ పరిధిలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో డ్రైనేజీ సమస్య గత సంవత్సర కాలంగా స్థానికులకు తీవ్ర ఇబ్బందికరంగా మారడంతో 2 రోజుల క్రితం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రామరాజు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి శుక్రవారం మున్సిపల్ సిబ్బందితో పైపులైన్ పనులు ప్రారంభించారు. సమస్యను పరిష్కరించినందుకు స్థానికులు వర్షం వ్యక్తం చేస్తూ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



పనులు చేపడుతున్న సిబ్బంది

ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న గడుగుగంగాధర్, కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు మాజీ పీసీసీ కార్యదర్శి రాంభూపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహేష్ కుమార్ గౌడ్ గ్రామ స్థాయి నుండి ఎంతో కష్టపడి పనిచేసి రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షులుగా, ఎమ్మెల్సీగా ఎదిగారని, నిరంతరం శ్రమించే వ్యక్తి మహేష్ కుమార్ అని ఆయన అన్నారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్నారని, ఆయన చేసిన సేవలు వల్లనే ఈ రోజు ఈ ఆస్థాయిలో ఉన్నారని అన్నారు. రాబోయే కాలంలో మరింత ఎదగాలని, ఎన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిల్లి భక్తవత్సలం, రామర్తి గోపి, విక్కీ యాదవ్, విపుల్ గౌడ్, వేణు రాజ్, జావేద్ అక్రమ్, సంతోష్, ఈసా, బొబ్బిలి రామకృష్ణ, ఉష, కేశ మహేష్, విజయలక్మి, ఐజాజ్, ప్రమోద్, ధర్మ గౌడ్, రాజేంద్ర ప్రసాద్, బంటు బలరాం, రాండుగు బాలకిషన్, పుపాల రవి, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్: పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసినట్టు పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాలనుండి పార్టీకి నిబద్ధతతో సేవలు చేస్తూన్న మహేష్ అన్న ఆదర్శప్రాయుడు అని అన్నారు. ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా జాతీయ కార్యదర్శిగా పిసిసి ప్రధాన కార్యదర్శిగా పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా పార్టీకి సేవలందిచారని తెలిపారు. పలు కథనాల ప్రకారం ఆయనకు పిసిసి అధ్యక్ష పదవి లేదా మంత్రి పదవి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ దూదిగాం ప్రమోద్, పట్టణ ఉపాధ్యక్షులు మీసాల రవి, అబ్దుల్ ఫాయిమ్, బట్టు శంకర్, ప్రధాన కార్యదర్శులు ఉస్మాన్, షైక్ పాష, సీనియర్ నాయకులు అజ్జు, పులి గంగాధర్, నయీమ్, భోజన్న, నందు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల కిషన్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు అఫ్రోజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్టు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆయనతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వినయ్‌కుమార్‌రెడ్డి

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

- తహసీల్దార్ కార్యాలయానికి తరలింపు



పోలీస్‌స్టేషన్‌లో ఇసుక ట్రాక్టర్

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని రామడుగు గ్రామంలో కొందరు అభివృద్ధి పేరుతో ఎలాంటి అనుమతి లేకుండా విచ్చలవిడిగా ఇసుక రవాణా చేస్తున్నట్టు సమాచారం తెలుసుకున్న స్టేషన్ హౌస్ ఇంచార్జ్ ఏఎస్ఐ దుర్గాప్రసాద్ శుక్రవారం హుటాహుటిన అక్కడికి వెళ్లి ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్లను వెంబడించగా నాల్గు ట్రాక్టర్లకు గాను ఒక ట్రాక్టర్ దొరికింది. దొరికిన ఒక ట్రాక్టరును స్టేషన్‌కు తరలించిన పోలీసులు ఎలాంటి కేసు పెట్టకుండా తహసీల్దార్ కార్యాలయానికి వాల్టా చట్టం ఆధారంగా పంపించినట్లు తెలిసింది. అక్రమ ఇసుక దొరికుతే నానా హంగామా సృష్టించే పోలీసులు నేడు జరిగిన ఘటనలో, అయినవారికి ఒక న్యాయం, సామాన్య ప్రజలకు ఒక న్యాయమా.. అని గ్రామస్తులు వాపోయారు.

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు

- ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి
- బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి/రెంజల్

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక సౌకర్యాలతో పాటు, వసతులను కల్పిస్తుందని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జానకంపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ప్రతి పాఠశాలలో బాల, బాలికల సౌకర్యం మేరకు మరుగుదొడ్లు, మూత్రశాలలు వేరువేరుగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది అన్నారు. అలాగే బాల బాధితులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు తాను కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పట్టభద్రుడు ఉన్న ఉపాధ్యాయులు ఉన్నందున బాల, బాలికలకు నాణ్యమైన విద్య బోధన అందించడమే ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. ఎమ్మెస్సీ ఫారం, బ్రాహ్మణపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్యే పరిశీలన జరిపారు. రానున్న జూన్ మాసంలో పాఠశాలు పునఃప్రారంభం కానునందున ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటా తిరుగుతూ బాల, బాలికల తల్లిదండ్రులకు ప్రభుత్వ బడులపై విద్య బోధన తీరుపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు వచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తమ ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు తాహెబ్‌బిన్ ఉందన్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, కోశాధికారి బొబ్బిలి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా రామ్మోహన్, రాధా కిషన్‌గౌడ్, బంజ కామప్ప, కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఎడపల్లి : ఉపాధ్యాయులతో, స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే..



రెంజల్ : పనులు పరిశీలిస్తున్న సుదర్శన్‌రెడ్డి

రెంజల్ : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన రెంజల్ జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు, నీలా జిల్లా పరిషత్ పాఠశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాట్ల గురించి ఆయన అధికారులతో చర్చించారు. పాఠశాలల అభివృద్ధి కోసం స్థానిక రైతులు ముందుకు వచ్చి మొరం పనులను చేపట్టాలని ఆయన సూచించారు. ప్రతి రైతు కనీసం మూడు ట్రాక్టర్ల మొరం తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులకు ఆదేశించారు. పాఠశాలల్లో చిన్నచిన్న మరమ్మత్తులన్నీ పూర్తి చేయాలని ఆయన పంచాయతీరాజ్ డిఈ రాజయ్యను ఆదేశించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులును పదవ తరగతి ఉత్తీర్ణత శాతం గురించి అడిగి తెలుసుకుని ఆయనను అభినందించారు. 100 శాతం విద్యార్థులు తీర్ణతతో పాటు 9.5 జీపీఏ రావడం సంతోషకరమన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చదివిన విద్యార్థులు అందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలలో అధిక ఫీజులు చెల్లించే అవకాశం లేకుండా ప్రభుత్వ పాఠశాలలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో భోజన కొనసాగు తోందన్నారు. స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, సాయిబాబా గౌడ్, ధనుంజయ్, సురేందర్‌గౌడ్, జావీద్ ఉద్దీన్, గియాసోద్దీన్, తాజా మాజీ సర్పంచులు రమేష్‌కుమార్, శనిగరం సాయిరెడ్డి, స్థానిక నాయకులు గంగా కృష్ణ, గంగాగౌడ్, కురుమ శ్రీనివాస్, ఎంపీటీసీ గడ్డం స్వప్న, ఇందిరారెడ్డి, కవిత, ప్రభాకర్, అధికారులు డిఈ, రాజయ్య. ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్, ఎంఈఓ గణేష్ రావు, పంచాయతీరాజ్ ఏఈ వినయ్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్లో బోర్ వేయించండి

- వార్డెన్ విన్నపం
- సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఎస్సీ హాస్టల్లో బోర్ వేయించండి అని మండల సర్వసభ్య సమావేశంలో వార్డెన్ విన్నవించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుంచాల విమల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ శాఖల వారీగా సంక్షేమ పథకాలు శాఖలు నిర్వహిస్తున్న పనులను చదివి వినిపించారు. మండలంలోని తొర్లికొండ గ్రామంలోని ఎస్సీ హాస్టల్ వార్డెన్ సంతోష్ హాస్టల్లోని వసతుల గురించి తెలియజేశారు. హాస్టల్లో మిషన్ భగీరథ కుళాయి ద్వారా నీళ్లు వస్తున్నా సరిపోవడం లేదని తెలియజేస్తూ ఒక బోరు బావి వేయించాలని అధికారు లకు వివరించారు. మిషన్ భగీరథ అధికారులు స్పందించి మాట్లాడుతూ.. తొర్లికొండ హాస్టల్‌కు రోజుకు 6000 లీటర్లను అంద జేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మండల కోఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్‌ఖాన్ మాట్లాడుతూ హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు బోరుబావి వసతి కల్పించి నీటి సమస్య తీర్చాలని అన్నారు. ఎలక్షన్ ఉన్నందున ఎటువంటి తీర్మానాలు చేయ లేదన్నారు.

తొర్లికొండ ఎస్సీ హాస్టల్ గురించి ఎంపీడీవో వివరణ కోరగా తొర్లికొండ హాస్టల్లో మిషన్ భగీరథ ద్వారా నీటి వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు నీటి వసతి సమస్య లేదని తెలియజేశారు. మిషన్ భగీరథ ద్వారా విద్యార్థులకు హాస్టల్‌కు కావలసి నీటి సౌకర్యం ఉందని తెలిపారు. హాస్టల్ వార్డెన్ అదనంగా బోర్ కావాలని కోరారు. గతంలో కూడా వార్డెన్ సర్వసభ్య సమావేశంలో ఈ సమస్య గురించి మాట్లాడారని తెలిపారు. త్వరలో హాస్టళ్లు సందర్శించి వివరాలు తెలుసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి మండల కో ఆప్షన్ నెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్, మండలంలోని ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కుంచాల విమల



పాల్గొన్న సభ్యులు

ఇసుక అక్రమ రవాణా అరికట్టండి



వినతిపత్రం అందజేస్తున్న రైతు

నవతెలంగాణ-జుక్కల్

రాత్రి వేళల్లో వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఇసుక అక్రమ రవాణా అరికట్టి చర్యలు తీసుకోవాలని మండలంలోని పడంపల్లి గ్రామరైతులు కోరారు. తహసీల్దార్ హిమబిందుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సందీప్ పటేల్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా వ్యవసాయక్షేత్రం పక్కనే ఉన్న పెద్దఎడ్గి వాగు నుంచి రాత్రిపూట గుర్తు తెలియని వ్యక్తులు నిత్యం దొడ్డు ఇసుకను తరలిస్తున్నారని తెలిపారు. పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, అందుకే రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇసుక తరలించడం వలన వ్యవసాయ భూమిలోని మట్టి వర్షాలు పెద్దగా పడినప్పుడు మట్టి కొట్టుకొని వ్యవసాయ భూమి కోతకు గురి అవుతోందని, నష్టం వాటిల్లుతున్నట్టు వాపోయాడు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి ఇసుక అక్రమరవాణా అరికట్టి తమ పంట పొలాలను కాపాడాలని కోరారు.

అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరం పరిశీలన



శిబిరంలో పాల్గొన్న పిల్లలు

నవతెలంగాణ-దోమకొండ

అంబారిపెట్ గ్రామంలో జరుగుతున్న వేసవికాల అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాన్ని శుక్రవారం కామారెడ్డి జిల్లా యువజన క్రీడల అధికారి దామోదర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన క్రీడాకారులాతో మాట్లాడుతూ.. తమ అముఉల్యమైన సలహాలను, సూచనలను ఇచ్చారు. వేసవి శిక్షణ శిబిరంలో అంబారిపెట్ గ్రామ క్రీడాకారిణి, క్రీడాకారులు 30మంది పాల్గొనడం జరిగింది. ఈ శిక్షనలో భాగంగా తమ వంతు సహాయ సహకారలు అందిస్తున్నటువంటి సీనియర్ క్రీడాకారుడు, బి.డి.ఎస్.ఎఫ్ నాయకుడు నిమ్మ సురేశ్, డి.వై.యస్.ఓ దామోదర్‌రెడ్డి, కోచ్ అవుసుల మహేంద్రచారి కృత్తతలు తెలిపారు.

రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచుతాం

- సహకార పరపతి సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగల్‌పాడ్ గ్రామంలో రూర్బన్ పథకం కింద సుమారు రూ.50 లక్షలతో నిర్మించిన గోదాం (గిడ్డంగిని), జిల్లా కలెక్టర్, సంబంధిత జిల్లా స్థాయి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, ఎడపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి, మంగల్‌పాడ్‌లో ఉన్న గోదాం(గిడ్డంగిని) స్వాధీనం చేసుకున్నారు. మొన్నటి వరకు మంగల్‌పాడ్ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు, యువకులు తాము నూతనంగా నిర్మించిన గిడ్డంగిని ఇవ్వమని, ఎంపీడీవో శంకర్, ఎంపీపీ కే శ్రీనివాస్‌కు వేరువేరుగా వినతి పత్రాలు సమర్పించారు. గ్రామస్తులు కలెక్టర్‌ను కలిసి విన్నపాలు చేసినప్పటికీ వారి ఫలితం ఫలించలేదు. సహకార సంఘం పరిధిలోకి మంగల్‌పాడ్ గిడ్డంగి (గోదాం) వెళ్లిపోయింది. సహకార సంఘం అధ్యక్షులు పోల మాలకారెడ్డి మాట్లాడారు. మంగల్‌పాడ్ రైతులు ఎడపల్లి సహకార సంఘానికి రావాల్సిన అవసరం లేకుండా రైతులకు కావాల్సిన అన్ని రకాల రసాయనిక ఎరువులను పెడ్డింగ్‌లో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. డిఏపి, భారామతి స్పోలా, బిష్, బీష్, యూరియా లాంటి రసాయనిక ఎరువులను అందుబాటులో ఉంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటూ ఎప్పటికప్పుడు తన వంతుగా పర్యవేక్షణ జరుపుతానని ఆయన అన్నారు. మంగల్‌పాడ్‌లోని నూతన (గోదాం) గిడ్డంగిలో ముందస్తు చర్యలలో భాగంగా ఎరువులను అందుబాటులో ఏర్పాటు చేశారు. దీంతో మంగల్‌పాడ్ గ్రామస్తులు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సహకార సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ చేపూర్ నగేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ చేపూర్ గంగాధర్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, పొన్నాల రాజు, గాంధారి దిలీప్‌రెడ్డి, పల్లె భూమయ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.



పోల మల్కారెడ్డిని సన్మానిస్తున్న రైతులు

6వ తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానం

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్‌లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతిలో 40 సీట్లకు ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ఎస్వో ఆర్.వినోద శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో ఉచిత హాస్టల్ వసతితో పాటు పౌష్టికాహారం, నైపుణ్యం కలిగిన విద్య బోధన అందిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో దరఖాస్తులు చేసుకునే వారు ఆధార్ కార్డు, బోనాఫైడ్, బర్త్ సర్టిఫికెట్, కుల, ఆదాయ, ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలతోపాటు 4 పాస్పోర్ట్ సైజ్ ఫొటోలతో సంప్రదించాలని సూచించారు..

నర్సరీని సందర్శించిన డీపీవో

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలో గల నర్సరీని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ చక్రవర్తి శుక్రవారం సందర్శించి మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సరీలో ఎన్ని వేల మొక్కలు ఉన్నాయని గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. సుమారు పదివేల మొక్కల పెంచుతున్నట్టు కార్యదర్శి తెలిపారు. జూన్ లేదా జూలై మాసంలో మొక్కలను నాటేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని డీపీఓ తెలిపారు. కార్యదర్శి నాగరాజు గౌడ్, సిబ్బంది పనితీరు పట్ల డిపిఓ సంతృప్తి వ్యక్తం చేశారు.

కరెంట్ షాక్‌తో ఆవు మృతి

నవతెలంగాణ-సదాశివనగర్



మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలోని పయ్యావుల శ్రీను అనే రైతు తాను వ్యవసాయం చేసుకునే స్థలంలో ఆవు శుక్రవారం ఉదయం కరెంట్ వైర్లు తెగి ఆవుపై పడి మృతి చెందిందని బాధితుడు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. విద్యుత్ అధికారులు స్పందించి ఆవు మృతి చెందడంతో ఉన్నతాధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నసురుల్లాబాద్

కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలంలోని మైలారం గ్రామ పంచాయతీ పరిధిలో గల కొచ్చేర మైసమ్మ ఆలయం సమీపంలో బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కురుపాటి శేఖర్ (45) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్ అని, అప్పుల బాధలు, ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో ట్రాక్టర్ నడుపుతూ.. జీవనం సాగిస్తున్నాడు. దీంతో గురువారం తిమ్మాపూర్ గ్రామానికి విచ్చేసిన ఆయన రాత్రి కొచ్చెర మైసమ్మ ఆలయ సమీపంలోకి వెళ్లి చెట్టుకు ఊరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ వివరించారు. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా అస్పత్రికి తరలించామని ఆమె పేర్కొన్నారు. మృతుడి భార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారని ఆమె తెలిపారు.

జీవన్‌రెడ్డి మాల్ రీ ఓపెన్

నవతెలంగాణ-ఆర్మూర్



ఈనెల 16 హైదరాబాద్‌కు చెందిన ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆర్టీసీ సివిల్ పోలీసుల పర్యవేక్షణలో జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్‌ను సీజ్ చేశారు. కాగా శుక్రవారం ఆర్టీసీ స్థలంలో లీజుపై నిర్మించిన ఈ మాల్‌ను హై కోర్ట్ ఆదేశాల మేరకు రీఓపెన్ చేశారు. విష్ణుజిత్ ఇన్ఫ్రా కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ పేరు మీద లీజుకు తీసుకున్న ఆశన్న గారి రజిత రెడ్డి హైకోర్టును ఆశ్రయించి ఆర్టీసీ అధికారులు వేసిన సీజ్ పై ప్రశ్నించారు. వారం రోజులుగా జీవన్ రెడ్డి మాల్ మూసివేతతో మాల్ లోని దుకాణాలు మొత్తం మూతపడడంతో పరిసర ప్రాంతాలు నిర్మానిష్యంగా మారాయి. రీఓపెన్ కావడంతో జనంతో సందడి వాతావరణం నెలకొంది.

ఏడాదైనా పూర్తికాని గోదాం నిర్మాణం

నవతెలంగాణ- మోపాల్

మోపాల్ మండల సొసైటీ పరిధిలో గల కంజర గ్రామశివారులో గత సంవత్సరం 12 లక్షల రూపాయల వ్యయంతో 200 మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మించడానికి పనులు మొదలుపెట్టారు సంవత్సరం కాలం గడిచిన కూడా ఇంకా నిర్మాణం పూర్తి కాలేదు. పాలకవర్గం దీని నిర్మాణంపై ఇంత నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరిస్తుందోనని రైతులు అంటున్నారు. ఒక గోడౌన్ నిర్మాణం దాదాపు సంవత్సర కాలంలో పూర్తి చేయవచ్చు. కానీ కంజర గ్రామంలో నిర్మించే గోడౌన్ నిర్మాణానికి మాత్రం ఇంకెన్ని సంవత్సరాలు పడుతుందో అని రైతులు ప్రశ్నిస్తున్నారు. సొసైటీకి సంబంధించిన సిబ్బంది వేతనాలు కానీ మరి ఇటువంటి సొసైటీల ఆదాయ వనరులు మాత్రం ఎరువులు అమ్మకం ద్వారా వచ్చే కమిషన్ కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చే కమిషన్ డబ్బులు మాత్రమే. ప్రభుత్వం నుండి మాత్రం ఏతోడ్పాటు ఉండదు. సొసైటీలన్ని స్వయం ప్రతిపత్తిగా ఉన్నందున, ప్రతి రూపాయి కూడా రైతుల నుండి వసూలు చేసిందే. అటువంటి అప్పుడు రైతుల డబ్బులతో రైతుల శ్రేయస్సు కోసం నిర్మించే గోడౌన్ నిర్మించడానికి మాత్రం అశ్రద్ధ వహిస్తున్నారు. గోడౌన్ పనులు వేగవంతం చేయకపోతే రోజులు గడిచిన కొద్దీ నిర్మాణ వ్యయం తడిసి మోపెడు అవుతుంది. అంటే 12 లక్షల రూపాయలకు అదనంగా మరికొంత డబ్బులు వెచ్చించాల్సి వస్తుంది. ఇదంతా రైతుల సొమ్మే. ఇప్పటికైనా పాలకవర్గం అతి త్వరలో నిర్మాణం చేపట్టాలని రైతులు పదేపదే కోరుతున్నారు. ఈ నిర్మాణం విషయంలో నవ తెలంగాణ డిసిఓ శ్రీనివాస్ ని సంప్రదించగా సంబంధించిన సొసైటీ సీఈఓ తో మాట్లాడి అతి త్వరలో నిర్మాణం పూర్తయ్యే విధంగా చూస్తానని ఆయన తెలిపారు.



మండల కేంద్రంలో అన్ని సొసైటీలో కంటే మోపాల్ సొసైటీలో విభిన్నమైన వాతావరణముంటుంది దాదాపు గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఇప్పుడు నాల్గవ వ్యక్తి చైర్మన్ కొనసాగుతున్నాడు అంటే సంవత్సరంకు ఒక వ్యక్తి చైర్మన్ కుర్చీని అధిరోహిస్తున్నాడు. ఈ ప్రస్తుత చైర్మన్ హయాంలో ఆయన ప్రారంభోత్సవం జరుగుతుందా లేదా వచ్చే సంవత్సరంలో ఎలాగో సహకార ఎన్నికలు జరుగుతాయి. అప్పుడు ఎలాగో నూతన పాలకవర్గం ఏర్పడుతుంది. కావున అప్పుడు వచ్చే నూతన పాలకవర్గం ఈ గోడౌన్‌ను ప్రారంభిస్తారో.. లేదో.. వేచి చూడాలి..

పేదలకు బియ్యం పంపిణీ



బియ్యం అందజేస్తున్న స్వచ్ఛందసంస్థ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, వారి ఆధ్వర్యంలో పట్టణంలోని జిరాయత్ నగర్‌లోగల విద్యా హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన "అవ్వకు బువ్వ" కార్యక్రమంలో ప్రతి నెల కార్యక్రమంలో పేదలకు ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాదాపు 52 మంది పేదవృద్దులకు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేష్ మాట్లాడుతూ.. అవ్వకు బువ్వ కార్యక్రమం ద్వారా పేద వృద్దులకు తమవంతు సహకారం అందిస్తున్నామని అన్నారు. 10 సంవత్సరాల క్రితం పీజీ చదివిన 18మంది సభ్యులం కలిసి రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థను ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి, విద్యా గోపికృష్ణ పట్వారి,, శ్రీకాంత్ కోశాధికారి గొనె శ్రీధర్, కార్యనిర్వహక కార్యదర్శులు , బేతు గంగాధర్, ఖాందేష్ సత్యం, తులసి పట్వారి, సంయుక్త కార్యదర్శి మీరా శ్రావణ్ సభ్యులు ఖోడే శ్రీనివాస్, బండారి నరేశ్, రాజేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు

- ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి



మాట్లాడుతున్న అధికారి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తన ఐదు సంవత్సరాల పదవి కాలంలో మండలంలో అభివృద్ధికి సహకరించిన తోటి ఎంపీటీసీ సభ్యులకు, అధికారులకు ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి అధ్యక్షతన చివరి మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల అభివృద్ధికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో ఎంతో కృషి చేశామన్నారు. ఇందుకు సహకరించిన తోటి ఎంపీటీసీ సభ్యులకు, మండల జిల్లా స్థాయి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పలు శాఖల అధికారులు మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి గైర్హాజర్ కావడం పట్ల ఎంపీపీ, సభ్యులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలకు ఒక మరో జరిగే సర్వసభ్య సమావేశానికి కూడా అధికారులు గైర్హాజరు కావడం సరైంది కాదని ఈ సందర్భంగా ఎంపీపీ పేర్కొన్నారు. విద్యుత్ పై జరిగిన సమీక్ష సమావేశంలో మండలంలో తరచు విద్యుత్ అంతరాయం కలగడం పట్ల ట్రాన్స్కో ఏఈ బాలరాజ్‌ను సభ్యులు ప్రశ్నించారు. లో వోల్టేజ్ మూలంగా ఇండ్లలో విద్యుత్ పరికరాలు కాలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యల తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏఈ కి సూచించారు. సమావేశంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కాలేరు శేఖర్, మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ మైలారం గంగాధర్, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న సభ్యులు

జాతీయ స్థాయి పోటీల్లో

ప్రతిభ కనబరిచిన నటరాజనృత్యానికేతన్ చిన్నారులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన నటరాజ నృత్యానికేతన్ చిన్నారులు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు నాట్య గురువు బాశెట్టి మృణాళిని శుక్రవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా లోని చిలకలూరిపేట మండలంలో ప్రగడ రామ్ మోహన్ రావు ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సాంస్కృతిక, శాస్త్రీయ నృత్య జానపద కార్యక్రమాలు 39వ కళా నిలయం వేదికగా ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన నటరాజ నృత్యా నికేతన్ విద్యార్థినులు 17 మంది పాల్గొని వారి నృత్య ప్రదర్శనలతో వీక్షకులను, కార్యక్రమానికి విచ్చేసినటువంటి అతిథులను న్యాయ నిర్ణేతల మన్ననలు పొందడంతోపాటు జాతీయ స్థాయి విజేతలుగా నిలిచారన్నారు. ప్రతిష్ఠాత్మకమైన నాట్య మయూరి అవార్డులతో పాటు సర్టిఫికెట్లు గెల్చుకుని తెలంగాణ రాష్ట్రం యొక్క కీర్తిని పెంచడంతోపాటు నిజామాబాద్ జిల్లాకే తలమానికంగా నిలిచారు. కార్యక్రమంలో భాగంగా నృత్య గురువు బాశెట్టి మృణాళిని నాట్య విజ్ఞాన్ అనే బిరుదుతో సత్కరించారు. ఈ సందర్భంగా నటరాజ నృత్య నికేతన్ సంస్థ వ్యవస్థాపకులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత మాడవేడి నారాయణ, నృత్య గురువు, విద్యార్థినుల తల్లిదండ్రులు మాట్లాడుతూ వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నృత్యానికేతన్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



అవార్డు, సర్టిఫికెట్లు అందుకున్న చిన్నారులు

ఎంపీపీ, వైఎస్ ఎంపీపీ పదవులు కాంగ్రెస్ కైవసం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి ఎంపీపీ, వైఎస్ ఎంపీపీ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నది. శుక్రవారం డిచ్ పల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఎంపీపీ అధ్యక్షులు, ఉపాధ్యక్షుల పదవులకు ఎన్నిక ను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో డిచ్‌పల్లి ఎంపీపీ చిన్నోళ్ల నర్సయ్య (నడిపల్లి ఎంపీటీసీ-2, వైస్ ఎంపీపీగా దండుగుల సాయిలు (అమృతాపూర్- ఎంపీటీసీ) ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రిసైడింగ్ అధికారి, జడ్పీ డీప్యూటీ సీఈవో సుందర వర్దరాజన్ ప్రకటించారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 17 మంది ఎంపీటీసీ సభ్యులకుగాను 13 మంది ఎంపీటీసీ సభ్యులు హజరయ్యారని, కోరం ఉన్నందున ఎన్నిక నిర్వహించినట్లు పేర్కొన్నారు. రెండు పదవులకు ఒక్కొక్క నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం ఎన్నికయిన ఎంపీపీ, వైస్ ఎంపీపీలకు ఎన్నిక పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. గతంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ రెండు పదవులు భాజపా పార్టీకి చెందిన వారు చేపట్టారు. అవిశ్వాస తీర్మాణంతో పదవులు ఖాళీలు కావడంతో ఈ రోజు ఎన్నిక నిర్వహించారు.



నియామకపత్రం అందజేస్తున్న అధికారి

కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం.

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి.

కష్టపడిపనిచేసే ప్రతికార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని, రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి నేతృత్వంలో ప్రజలు అశించిన స్థాయిలో అభివృద్ధి కొనసాగుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్రెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన ఎన్నికల్లో డిచ్పల్లి ఎంపీపీ అధ్యక్షులుగా చిన్నోళ్ల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా దండుగుల సాయిలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వారిని శాలువాతో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, స్థానిక నాయకులు, ఎంపీటీసీ, కార్యకర్తలు సన్మానించారు. అనంతరం నగేష్‌రెడ్డి మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థలో కాంగ్రెస్పార్టీ అభ్యర్థులను భారీమెజారిటితో గెలిపించడానికి కృషిచేస్తామన్నారు.



పాల్గొన్న సభ్యులు

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం మొదటి సంవత్సరం పరీక్షలు జరగగా మధ్యాహ్నం రెండవ సంవత్సరం విద్యార్థుల పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం మొదటి సంవత్సరం విద్యార్థులు మొత్తం 3,662 మందికి గాను 307 మంది విద్యార్థులు గైర్ హాజరు కాగా 3,335 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి టి. రవికుమార్ తెలియజేశారు. ఉదయం మొత్తం 32 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రజియుధిన్ అస్లాం, దేవరామ్ తో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, సెట్టింగ్స్ స్క్వాడ్ లు మొత్తం 28 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి నాలుగు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. మొత్తం 91.6శాతం మంది విద్యార్థులు ఉదయం హాజరయ్యారు.

మధ్యాహ్నం రెండవ సంవత్సరం పరీక్షలకు మొత్తం విద్యార్థులు1,498 మందికి గాను 1,396 మంది హాజరు కాగా 102 మంది విద్యార్థులు గైరహాజరయ్యారు. మధ్యాహ్నం మొత్తం 35 పరీక్ష కేంద్రాలను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్, సిటింగ్స్ స్క్వాడ్ లు 29 పరీక్ష కేంద్రం తనిఖి చేయగా, జిల్లా ఇంటర్ విద్యా అధికారి 6 పరీక్ష కేంద్రాలు తనిఖీ చేశారు. మధ్యాహ్నం మొత్తం 93.2శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొదటి రోజు తెలుగు, హిందీ, ఉర్దూ, అరబిక్‌తో పాటు ఒకేషనల్ లో జనరల్ ఫౌండేషన్ కోర్స్ సబ్జెక్టుల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

వ్యాపార సంస్థలలో తూనికలు కొలతల శాఖ అధికారుల తనిఖీలు

నవతెలంగాణ-బోధన్

వ్యాపారులు వినియోగదారుల పట్ల మోసపూరితంగా వివరించడంతో వినియోగదారుల నుండి అందిన ఫిర్యాదుల మేరకు శుక్రవారం జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారులు బోధన్ పట్టణంలోని పలు కిరణా వ్యాపార సముదాయాలలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో వస్తువులపై తయారీ తేది, గడువు ముగింపు తేదీలు, సరుకుల నాణ్యత, తూకంలో మోసాలు లేకుండా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వినియోగదారుల పట్ల ఇబ్బందిగా వ్యవహరించరాదని, సరుకులు నాణ్యతగా ఉండాలని లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించరు. ఈ తనిఖీలలో జిల్లా తూనిక,కొలతల శాఖ అధికారి సుజత్ ఆలీ,ఇన్స్పెక్టర్ నరేష్ తదితరులు ఉన్నారు.

రైతులు తప్పనిసరిగా రసీదు పొందాలి



మోర్తాడ్ : రికార్డులు పరిశీలిస్తున్న అధికారి

నవతెలంగాణ-మోర్తాడ్/కోటగిరి

రైతులు విత్తన దుకాణాలలో విత్తనాలు కొన్నప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని భీంగల్ ఏ డి ఏ మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రవేట్ వ్యవసాయ విత్తన దుకాణాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. విత్తనాలు కొనుగోలు చేసే రైతు పేరుతో పాటు తండ్రి పేరును తప్పనిసరిగా నమోదు చేయాలని, కొనుగోలు చేసిన రైతు వివరాలను పూర్తిగా సంబంధిత డీలర్ వద్ద భద్రంగా ఉండాలని అన్నారు. లేబుల్ లేని విత్తనాలను కొనుగోలు చేయకూడదని, రైతులు తప్పనిసరిగా కంపెనీ వివరాలను చూడాలని అన్నారు. ప్రతి డీలర్ తప్పనిసరి స్టాక్ వివరాలను షాపు వద్ద ప్రచురణ చేయాలని సూచించారు. మండలంలో ఉన్న అన్ని విత్తన డీలర్లను మండల అధికారితోపాటు ఏఈవోలు రోజువారిగా తనిఖీలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

కోటగిరి: మండల కేంద్రంలో పలు విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు పరిశీలించారు. స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు నకిలీ పరి విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కంపెనీ విత్తనాలను అమ్మాలని ఆదేశించారు



కోటగిరిలో..

ఉపాధి కూలీల పొట్టకొడుతున్న కేంద్రం

- కొలతలకు సంబంధం లేకుండా రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి
- 250రోజుల పనికల్పించాలి
- కుటుంబంలోని అందరికి పని ఇవ్వాలి
- ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-సిరికొండ

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల పొట్టకొడుతు, ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పూనుకుంటున్నదని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని కొండాపూర్, తూంపల్లి గ్రామల్లోని ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించి, కూలీల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్)కు సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలకు పాల్పడుతుందని, నిధులను తగ్గించడానికి అనేక సమస్యలు సృష్టించి పథకాన్ని పాతరపెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. తక్కువ వేతనాలే అయినా వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని తెలిపారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ ఎం ఎస్) మొబైల్ యాప్‌ని ప్రవేశపెట్టడంతో కార్మికులకు సమస్యలను మొదలయ్యాయన్నారు. ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, వారానికి ఒకసారి మాస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రమాద బీమా 10 లక్షలు అవకాశం కల్పించాలని, ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. పని ప్రదేశంలో ఓఆర్ఎస్ మెడికల్ కిట్లు మజ్జిగ పాకెట్లు, మంచినీళ్ల, టెంటు సౌకర్యం, వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించా లన్నారు. గడ్డ పలుగులు. పారలు. బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలని, ఈఎస్ఐ. పిఆర్సి ని అమలు చేయాలి అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికేఎంఎస్)నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఈ.రమేష్ అధ్యక్షత వహించాగా (ఏఐపీకేఎంఎస్) జిల్లా సహాయ కార్యదర్శి. సాయరెడ్డి, నాయకులు బి. కిషోర్, సిపిఐ(ఎం ఎల్.) ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, మండల కమిటీ సభ్యులు లింబాద్రి, సర్పంచ్ సాయిలు, కిషోర్, బాల్ రెడ్డి, ఎర్రన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్

పనులను నాణ్యతతో చేపట్టాలి

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-బోధన్

అమ్మబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పాఠశాలలో చేపడుతున్న మరమ్మతు పనులను నాణ్యతగా చేపట్టాలని లేని ఎడల చర్యలు తప్పవని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బోధన్ మండలం పెంటాఖుర్దు, సాలూర మండలం తగ్గెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే వరకు పనులు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం చేసిన నాసిరకంగా చేసిన తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు గంగాశంకర్, ఇల్తెపు శంకర్, ఎంఈఓ నాగనాథ్, నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతుల్లేవ్..
- వ్యాపారంగా మారిన విద్య
- తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాల్లో బెస్ట్ ఫీజుల నియంత్రణ చట్టం :ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు
- 'రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం-ఆవశ్యకత'పై రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో/కాప్రా

రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరిలోని ఈసీఐఎల్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం 'రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం - ఆవశ్యకత' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, చట్టం అమలు కోసం రాబోయే రోజుల్లో పెద్దఎత్తున పోరాటం రూపొందిస్తామని తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ.. ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినా.. ఇప్పటి వరకు ఎలాంటి చొరవా చూపలేదన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 374 విద్యాసంస్థల్లో సర్వే చేసినట్టు తెలిపారు. ప్రజలు విద్యార్థుల ఫీజుల కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తేలిందన్నారు. ప్రభుత్వ విద్యారంగంపై తల్లిదండ్రులకు నమ్మకం లేకుండా పోయిందని, దీనికి కారణం అక్షరాలా రాష్ట్ర ప్రభుత్వమే అని చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లలో సరైన సౌకర్యాలు, సరిపడా టీచర్స్ లేరన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ వర్క్‌షాప్స్ పేరుతో తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో విద్య వ్యాపారమైందన్నారు. ఈ మూడు జిల్లాల్లోనే దాదాపు రూ.82వేల కోట్ల బిజినెస్ నడుస్తోందన్నారు. నర్సరీకే రూ.లక్ష నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

15 రాష్ట్రాల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలులో ఉందని, వీటిని మోడల్‌గా తీసుకుని తెలంగాణలోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోనే బెస్ట్ ఫీజుల నియంత్రణ చట్టం తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాల్లో అమల్లో ఉందన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రయివేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు ఇవ్వాలని ఉన్నా అమలు కావడం లేదన్నారు.

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ.. ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ రూ.వేల కోట్లు దోచుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ స్కూల్స్‌ని అభివృద్ధి చేయడం లేదన్నారు. జేవీవీ రాష్ట్ర కార్యదర్శి వరప్రసాద్ మాట్లాడుతూ.. విద్యకు జీడీపీలో 6 శాతం నిధుల కేటాయింపు జరగాలని ప్రతిపాదిస్తే.. రాష్ట్ర ప్రభుత్వం 2.81 శాతం మాత్రమే కేటాయించినట్టు తెలిపారు.

అక్షరాస్యత పెరిగితే ప్రశ్నిస్తారనీ, ఎదురు తిరుగుతారనే కారణాలతోనే ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం లేదని ఆరోపించారు. నేపాల్‌లో 77 శాతం, శ్రీలంకలో 92 శాతం, బాంగ్లాదేశ్‌లో 74 శాతం, పాకిస్థాన్‌లో 58 శాతం అక్షరాస్యత ఉందని తెలిపారు. జపాన్, రష్యాను ఏషియన్ టైగర్స్ అంటారని, ఎందుకంటే అక్కడ 99 శాతం అక్షరాశ్యత ఉందని అన్నారు. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలు చాలా బాగున్నాయని, తెలంగాణలోనూ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.వినోద, నాయకులు శారద, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అన్వర్, ఏఐఎస్ఎఫ్ కాప్రా మండల కన్వీనర్ సతీష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్, ఏఐవైఎఫ్ నాయకులు ప్రసాద్, మహేష్, స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ, ఏఎస్‌రావు నగర్ విజ్ఞాన వేదిక నాయకులు యాదగిరిరావు, జేవీవీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, జిల్లా సహాయ కార్యదర్శులు అవినాష్, కార్తీక్, జిల్లా కమిటీ సభ్యులు మహేశ్వర్, శివ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికురాలిపై లైంగిక వేధింపులు దారుణం

- శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌ను అరెస్టు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్‌లోని గాజుల రామారం 25వ సర్కిల్ పరిధిలో మున్సిపల్ కార్మికురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడిన శానిటేషన్ ఫీల్డు అసిస్టెంట్ కిషన్‌ను అరెస్టు చేయాలని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ. రమ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని కార్మికురాలిని లైంగికంగా వేధించడం దారుణమని పేర్కొన్నారు. అతన్ని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

డీహైడ్రేషన్ కోసం డబ్ల్యూహెచ్ఓ సిఫార్సు చేసిన ఓఆర్ఎస్

నవతెలంగాణ - హైదరాబాద్



భారతదేశంలో మండుతున్న ఎండలతో పాటుగానే డీహైడ్రేషన్ సమస్యను ఎదుర్కోవడంలో ఒక క్లిష్టమైన సవాలును సైతం ఎదుర్కొంటోంది. ముఖ్యంగా పిల్లలలో మరణాలకు మూడవ ప్రధాన కారణమైన అతిసార కేసుల పరంగా సవాళ్లను ఎదుర్కొంటుంది. ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓఆర్ఎస్) ఒక ముఖ్యమైన ఔషధం అయినప్పటికీ, ఇటీవలి ఎన్ఎఫ్‌హెచ్ఎస్ -5 డేటా అతిసారంతో బాధపడుతున్న పిల్లలలో 60.6% మాత్రమే ఓఆర్ఎస్ ని అందుకుంటున్నారని వెల్లడిస్తుంది, ఇది అవగాహన, సరైన వినియోగం పెరగాల్సిన ఆవశ్యకతను హైలైట్ చేస్తుంది. ఫిలిం నగర్‌లోని మాగ్నా సెంటర్స్‌లోని చీఫ్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ శివరంజని సంతోష్ మాట్లాడుతూ పిల్లలలో డైయేరియా, డీహైడ్రేషన్ సమస్యను నిర్వహించడంలో ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) యొక్క ముఖ్యమైన పాత్రను వెల్లడిస్తూ, "డయేరియా కారణంగా వేగంగా శరీరం లో నీటి శాతంతో పాటుగా ఎలక్ట్రోలైట్ నష్టానికి దారితీస్తుంది. ఫలితంగా తీవ్రమైన డీహైడ్రేషన్ కు దారితీస్తుంది. సూటిగానే అయినప్పటికీ శరీరంలో నీటి శాతం, ఎలక్ట్రోలైట్‌లను ఓఆర్ఎస్ పునరుద్ధరిస్తుంది. ఐదేళ్లలోపు పిల్లలను త్వరగా కోలుకునేలా చేసే అత్యంత ప్రభావవంతమైన నివారణ ఇది. ప్రభావవంతంగా మాత్రమే కాకుండా సురక్షితంగా కూడా ఓఆర్ఎస్ ఉంటుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. సరైన పరిమాణంలో లేని ఉప్పు లేదా చక్కెర మిశ్రమాలు హానికరం. సరైన డీహైడ్రేషన్ చికిత్సకు నీరు మరియు ఎలక్ట్రోలైట్‌ల యొక్క ఖచ్చితమైన సమతుల్యత అవసరం. సరికానటువంటి రీతిలో ఇంట్లో తయారుచేసిన సొల్యూషన్స్ లేదా అధిక చక్కెర పానీయాలను ఉపయోగించడం వల్ల ఈ సమతుల్యత దెబ్బతింటుంది. ప్రజా అవగాహన ప్రచారం ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ప్రమాణాలతో కూడిన ఓఆర్ఎస్ సొల్యూషన్స్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. గుర్తించదగిన బ్రాండ్‌లు అయినటువంటి ప్రోలైట్ ఓఆర్ఎస్, డాక్టర్ మోరేపెన్ ఓఆర్ఎస్, లేదా ఓఆర్ఎస్ వాలైట్ వంటివి ఈ ప్రమాణాలకు కట్టుబడి ఉన్నాయి. డిహైడ్రేషన్ ను ఎదుర్కోవడానికి సురక్షితమైన మరియు సమర్థవంతమైన మార్గాన్ని అందిస్తాయి.

టీఎస్‌యూటీఎఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్

షేక్ మహబూబ్ అలీ ఆకస్మిక మృతి

- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆఫీసు బేరర్, ఆడిట్ కమిటీ కన్వీనర్, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకుడు షేక్ మహబూబ్ అలీ (60) ఆకస్మికంగా శుక్రవారం మరణించారు. తీవ్రమైన గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లో ఆయన తుదిశ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వచ్చేనెల ఎనిమిదో తేదీన నిర్వహించబోయే తన కుమార్తె వివాహ నిమిత్తం పెళ్లి బట్టలు, ఆభరణాల కొనుగోలు కోసం ఆయన హైదరాబాద్‌కు వచ్చారు. కూకట్‌పల్లిలోని ఒక నగల దుకాణంలో షాపింగ్ చేస్తూ తీవ్రమైన గుండెపోటు తో కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు పక్కనే ఉన్న ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్టు వైద్యులు ధృవీకరించారు. సమాచారం తెలిసిన వెంటనే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, నాయకులు డి మస్తాన్ రావు ఆస్పత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన భౌతికకాయాన్ని ఖమ్మం పంపించేందుకు సహకరించారు. శనివారం మధ్యాహ్నం ఖమ్మంలో మహబూబ్ అలీ అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.



ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరు

మహబూబ్ అలీ 1989లో చింతూరు మండలంలో ఉపాధ్యాయునిగా నియమితులయ్యారు. అప్పటినుంచి యూటీఎఫ్‌లో చురుకుగా పనిచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ మండలాల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. సంఘం విస్తరణకు విశేష కృషి చేశారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యునిగా, గత రెండేండ్లుగా ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా, రాష్ట్ర ఆఫీసు బేరర్‌గా పనిచేస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచారు. జిల్లా, మండల కమిటీల జమా ఖర్చుల నిర్వహణ, ఆడిటింగ్‌పై కార్యకర్తలకు తర్ఫీదునిచ్చారు. సంఘ కార్యక్రమాల్లోనూ, ఆర్థిక వ్యవహారాల్లోనూ ముక్కుసూటిగా వ్యవహరించేవారు. ఉపాధ్యాయుల సర్వీసు విషయాలపై మంచి అవగాహన కలిగి తరగతులను బోధించేవారు. జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేశారు. మంచి ఉపాధ్యాయునిగా పనిచేసిన ఆయన అన్ని పాఠశాలల్లోనూ గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన ఖమ్మం గ్రామీణ మండలం ఎంవి పాలెం ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

అలీ మరణం ఉపాధ్యాయులకు తీరనిలోటు : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ మహబూబ్ అలీ మరణం ఉపాధ్యాయులకు తీరనిలోటని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తెలిపారు. ఆయన మరణం పట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాం : టీఎస్‌యూటీఎఫ్

నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోవటం సంఘానికి, ఉపాధ్యాయులకు తీరని లోటని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఆయన మరణం పట్ల టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి సంతాపం, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

ఆరు గ్యారంటీలతో అందలం..

ఆరు నెలల్లోనే వక్రబుద్ధి బహిర్గతం

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
- అభ్యర్థుల గుణగణాలను పరిశీలించండి : ఎంపీ నామ
- మంచి వ్యక్తులను ఎన్నుకునే సంప్రదాయం : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి
- పట్టభద్రులారా మీ ఓటు వృధా కానీయొద్దు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-సత్తుపల్లి

ఆరు గ్యారంటీ పథకాలతో అందలమెక్కిన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం ఆరు నెలల్లోనే బహిర్గతమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని బోనకల్, పాలేరు నియోజకవర్గంలోని బారుగూడెం గ్రామం, సత్తుపల్లి మండలంలోని ఎంఆర్ గార్డెన్‌లో పట్టభద్రులతో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సభలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అందరిని మోసం చేసిందన్నారు. గులాబీ జెండా పుట్టిన కాడ్నుంచి ఈ సీటు బీఆర్ఎస్‌దేనన్నారు. ప్రస్తుతం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ఆషామాషీ కావని, ఈ ఎన్నికలు మన పిల్లల భవిష్యతు బాగుండాలని కోరుకొనే ఎన్నికలని తెలిపారు. ఇంతకు ముందు ఎన్నికైన పల్లా రాజేశ్వరరెడ్డి పట్టభద్రుల కోసం నిరంతరం పనిచేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్‌ను కూడా వేయలేక పోయారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ భృతి ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడేమో ఆ హామీ ఇవ్వలేదని బుకాయిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలవకపోయినా వారికి ఏ ధోకా ఉండదని, ఒకవేళ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే పట్టభద్రుల పక్షాన మాట్లాడే అవకాశం ఉండదన్నారు. అదే రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే.. అందరి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే దమ్ము అతనికి ఉందన్నారు.ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎవరి గుణం ఎలాంటిదో అందరికి తెలిసిందేనన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల గుణగణాలను పరిశీలించి ఎవరికి ఓటెయ్యాలో విజ్ఞులైన పట్టభద్రులు నిర్ణయించుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ .. మీడియాను అడ్డం పెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తికి ఓటెయ్యాలా, నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న వ్యక్తికి ఓటెయ్యాలా అనే అంశాన్ని పరిగణన లోకి తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలతో సంబంధం లేకుండా మంచి వ్యక్తులను ఎన్నుకొనే సంప్రదాయం మనకున్నదని, ఇప్పుడు కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించాలని పట్టభద్రులను కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. రాకేశ్‌రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా పేద బిడ్డల భవిష్యతు గొప్పగా మారే అవకాశం ఉంటుందన్నారు. మీ ఓటు వృధా కాకుండా మొదటి ప్రాధాన్యత ఓటును 3వ నెంబరులో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి వేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐదు మండలాల నుంచి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

'ఇండియా'తోనే సర్వతోముఖాభివృద్ధి

- దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు
- మోడీది నియంతృత్వ పోకడ
- ఫరీద్ కోట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇండియా బ్లాక్ అధికారంలోకి వస్తే సుస్థిర ఆర్థిక విధానాలతో దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్‌కోట్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అంతకు ముందు పలు సభలు, సమావేశాల్లో ప్రసంగించారు. డిప్యూటీ సీఎం వరుసగా మూడో రోజు ఫరీద్‌కోట్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా ప్రచారాన్ని కొనసాగించారు. మరోవైపు పార్టీ నేతలను సమన్వయం చేస్తూ సభలు నిర్వహిస్తున్నారు. స్థానిక ఓటర్లతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకుంటున్నారు. గత పదేండ్లుగా మోడీ ప్రభుత్వం అనుసరించిన పక్షపాత వైఖరి, వేధింపుల కారణంగా మన దేశం నుంచి అనేక ప్రయివేటు పెట్టుబడులు తరలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ భారం, ఆకస్మిక లాక్‌డౌన్ తదితర నిర్ణయాలు కొద్దిమంది పారిశ్రామికవేత్తలకు కాసుల పంట పండించాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వ తప్పిదాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి దెబ్బతిన్నదని చెప్పారు. యూపీఏ హయాంలో దేశానికి పెట్టుబడులు భారీగా తరలివచ్చాయని గుర్తు చేశారు. పారిశ్రామిక వేత్తల్లో నెలకొన్న అపనమ్మకాన్ని రానున్న ఇండియా బాక్ ప్రభుత్వం తొలగిస్తుందని భరోసా ఇచ్చారు. చట్టబద్ధమైన పాలనతో అందరి విశ్వాసాన్ని పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడితే దేశ ఆర్థికరంగం ఒడిదుడుకులకు గురవుతుందనీ, స్టాక్ మార్కెట్లు పతనమవుతాయంటూ బీజేపీ నాయకులు పెట్టుబడిదారుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నారని విమర్శించారు. అయితే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు దేశ ప్రజలు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. వారు మార్పును కోరుకుంటున్నారని ఆయన వివరించారు. విద్వేష రాజకీయాలతో దేశం విసిగిపోయిందనీ, ఇప్పుడు సొంత సమస్యల పరిష్కారానికి ఓటర్లు సిద్ధమయ్యారని గుర్తు చేశారు. యువత ఉద్యోగాల కోసం, రైతులు కనీస మద్దతు ధర కోసం, రుణమాఫీ కోసం, మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం స్వావలంబన కోసం, కార్మికులు వేతనాల రక్షణ కోసం, ఇండియా బ్లాక్‌కు ఓట్లు వేస్తున్నట్టు తెలిపారు. ప్రజల మధ్య శతృత్వాన్ని, రాష్ట్రాల మధ్య విద్వేషాలను పెంచేలా ప్రధాని మోడీ ప్రసంగాలున్నాయని ఆక్షేపించారు. మోడీ అన్నీ తానై మొత్తం దేశాన్ని నడపాలనుకోవడం ఆయన నియంతృత్వ పోకడలకు నిదర్శనమన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి రప్పించడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం వంటి హామీలను బీజేపీ నెరవేర్చలేదని విమర్శించారు. రిజర్వేషన్లు, రాజ్యాంగం అనే ప్రధాన అంశాలే ఎజెండాగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగాన్ని బీజేపీ మార్చాలనుకుంటున్నదనీ, ప్రజాస్వామ్యాన్ని అణిచివేయాలని చూస్తున్నదని విమర్శించారు. అందుకే ఈ ఎన్నికలు దేశానికి చాలా ముఖ్యమైనవి అని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వివరించారు.

విభజన హామీలు అమలు చేయని మోడీ

- దొడ్డు వడ్లకూ రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇవ్వాలి :సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఏర్పడిన పదేండ్ల కాలంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. తెలంగాణ, ఏపీకి చేసిందేమీ లేదన్నారు. హైదరాబాద్ మఖ్దూంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ తాచు పాములాంటిదనీ, దానికి తలతోపాటు తోకలోనూ విషం ఉంటుందని చెప్పారు. ఆ పార్టీది దేశాన్ని ఖండఖండాలుగా విభజించే రాక్షస ఆలోచనా విధానమని అన్నారు. మరో వందేండ్ల వరకు తానే ప్రధానిగా ఉంటానంటూ మోడీ చెప్తున్నారనీ, ఇలాంటి నిరంకుశ, నియంతృత్వ, ఏక వ్యక్తి పాలనను ఎక్కడా చూడలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్‌కు చెందిన 25 ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరతారంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించారనీ, దీన్నిబట్టి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని అంగీకరించినట్టేనని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కేంద్రం అనేక వాగ్దానాలు చేసిందనీ, విభజన చట్టంలోని బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం, ఐఐఎం, షెడ్యూల్ 9లో సంస్థల విభజన పూర్తి కాలేదని విమర్శించారు. బీజేపీకి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ ఆ పార్టీ నాయకులు చెప్తున్నారనీ, మోడీ మాత్రం మార్చబోమంటున్నారని చెప్పారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగించడమంటే రాజ్యాంగ వ్యతిరేకం కాదా? అని ప్రశ్నించారు. ఏదో ఒక పేరుతో హిందూ, ముస్లింల విభజన తీసుకొచ్చి రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని విమర్శించారు. ఇష్టానుసారంగా మాట్లాడుతున్న మోడీపై ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకునే పరిస్థితుల్లో లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమికి అనుకూలంగా ఉంటాయని చెప్పారు. శ్రీరాముని కళ్యాణం జరగకుండానే తలంబ్రాలు పంచడం పాపమని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభానికి కేసీఆర్ పాలన కారణమని విమర్శించారు. మేధావులు, వివిధ రంగాల నిపుణులు, రాజకీయ పార్టీల నాయకుల సలహాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లాలని సూచించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించాలనీ, పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేయాలని కోరారు. వరి వేస్తే ఉరి అని చెప్పిన కేసీఆర్‌కు వ్యవసాయం గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. సన్నబియ్యానికి బోనస్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నా మనీ, దొడ్డు వడ్లకూ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్యపద్మ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు ప్రిన్సిపాళ్లను సంప్రదించండి

- అదనపు సంచాలకులు శ్రీనివాసాచారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 2024-25 విద్యాసంవత్సరంలో ఆరో తరగతిలో మొత్తం సీట్లతోపాటు ఏడు నుంచి పదో తరగతి ప్రవేశాలకు సంబంధించి ఖాళీ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేశామని మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతనెల ఏడో తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించామనీ, 62,983 మంది దరఖాస్తు చేస్తే 51,877 (82.37 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. విద్యార్థుల మార్కులు, ర్యాంకులు, మెరిట్ జాబితాను పాఠశాల వారీగా రూపొందించి సంబంధిత మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లకు పంపించామని వివరించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు ప్రవేశాలకు సంబంధిత మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లను సంప్రదించాలని సూచించారు. దరఖాస్తు ఫారం, హాల్‌టికెట్‌తోపాటు అవసరమైన ధ్రువపత్రాలను తీసుకెళ్లాలని కోరారు. ఇతర వివరాలకు telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌నుసంప్రదించాలని సూచించారు.

ఎడ్‌టెక్ లీడ్‌లో సిబిఎస్‌ఇ టెన్త్ పరీక్షలో 90% స్కోర్ చేసిన విద్యార్థులు 80 శాతం



నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ స్కూల్ ఎడ్‌టెక్ లీడ్ కు చెందిన 10వ తరగతి విద్యార్థుల 2024 సంవత్సరపు బ్యాచ్ , సిబిఎస్‌ఇ బోర్డు పరీక్ష ఫలితాల్లో అపూర్వ ఫలితాలను సాధించింది. గతేడాది 90 మంది విద్యార్థులు 90% కంటే ఎక్కువ మార్కులు సాధించగా, ఈ ఏడాది 161 మంది లీడ్ విద్యార్థులు 90% కంటే ఎక్కువ మార్కులు సాధించారు. లీడ్ పాఠశాలలకు వివరణాత్మక పాఠ్య ప్రణాళికలు, ఉపాధ్యాయులకు అవసరమైన వనరులు, అభ్యాస పరీక్షలు మరియు విద్యార్థులకు మాక్ పరీక్షలను నిర్వహించటం ద్వారా బోర్డు పరీక్షలకు సిద్ధం చేస్తుంది. అదనంగా, లీడ్ యాప్ విద్యార్థులకు అపరిమిత అభ్యాస అవకాశాలను అందిస్తుంది, వారి పరీక్ష కు సిద్ధం కావటంలో మరింతగా మద్దతు ఇస్తుంది. సంగారెడ్డిలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్‌కు చెందిన గైని అక్షయ, రాచపూడి శ్రీ చార్వి మోహన నివేదిత, లాడే సర్వేష్ కుమార్, మందా సాత్విక్, రెడ్డిగారి శ్రీజ వరుసగా 98%, 97%, 96%, 95% మరియు 95% సాధించడం గమనార్హం. అనేక మంది లీడ్ విద్యార్థులు గణితం, సాంఘిక శాస్త్రం మరియు సంగీతం వంటి సబ్జెక్టులలో 100 మార్కులు సాధించారు.

జెన్ ఏఐపై బైన్ అండ్ కంపెనీ మెటా రిపోర్ట్

నవతెలంగాణ - హైదరాబాద్

పెద్ద, చిన్న వ్యాపారాలలో సంభాషణాత్మక సందేశ ప్లాట్‌ఫారమ్ల స్వీకరణ వేగవంతం కావడంతో, ఉత్పాదక ఏఐ పరివర్తన శక్తి వ్యాపారాలను సంభాషణ ఆధారిత వాణిజ్యం వైపు మళ్లిస్తోంది. తాజాగా విడుదల చేసిన బైన్ అండ్ కంపెనీ, మెటా 'విన్ విత్ కన్వర్సేషన్స్' నివేదిక ప్రకారం, సమీక్ష నిర్వహించిన పెద్ద సంస్థలలో 70% ఇప్పటికే సంభాషణ ప్లాట్‌ఫారమ్లను ఉపయోగించి తమ వినియోగదారులలో సగం మందితో అనుసంధానమై ఉన్నాయి. అంతేకాకుండా, సమీక్ష నిర్వహించిన పెద్ద సంస్థలలో 60% మంది రానున్న 3-4 ఏళ్లలో సంభాషణ ప్రయాణాలపై తమ వ్యయాన్ని పెంచాలని యోచిస్తున్నాయి. ఈ నివేదిక, తుది వినియోగదారులు, వ్యాపారాల సమీక్ష ఆధారంగా, ఎంటర్ప్రైజెస్, చిన్న వ్యాపారాలు, డిజిటల్ వినియోగదారుల మధ్య సంభాషణ ప్రయాణాలకు సంబంధించిన అభిప్రాయాలను విశదీకరిస్తుంది. జెన్ ఏఐ ఈ దార్శనికతకు కేంద్రంగా ఉంటుందని మెటా హెడ్ ఉపాధ్యక్షురాలు సంధ్యా దేవనాథన్ తెలిపారు.

కొత్త స్మార్ట్ ఫోన్ పోకో ఎఫ్6 5జీ విడుదల

నవతెలంగాణ - హైదరాబాద్

జెన్ జీ ట్రెండ్‌సెట్టర్ల కోసం మధ్య-శ్రేణి విభాగంలో ఫ్లాగ్‌షిప్ స్మార్ట్ ఫోన్ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి కట్టుబడిన పోకో తాజాగా న్యూఢిల్లీలో జరిగిన హై వోల్టేజ్ ఈవెంట్లో భారతదేశంలో పోకో ఎఫ్6 5జీని విడుదల చేయడం ద్వారా తన ఎఫ్ సిరీస్‌ను అప్గ్రేడ్ చేసింది. పోకో ఎఫ్6 5 భారతదేశంలో అత్యంత ఎదురుచూస్తున్న స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ప్రాసెసర్ని కలిగి ఉండగా, జెన్ జీ గేమర్లు, ఫోటోగ్రఫీ ప్రియులు, టెక్ ప్రేమికులను ప్రత్యేకంగా ఆహ్లాదపరిచేలా తయారు చేశారు. పోకో ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో తనకంటూ ప్రత్యేక స్థానంతో, సరసమైన ధరలో అగ్రశ్రేణి పనితీరును అందిస్తుంది. ఇది అందుబాటులో ఉండే ఆవిష్కరణకు చిహ్నంగా నిలుస్తూ, మధ్య-శ్రేణి ఫోన్ల కోసం నిరంతరంగా అంచనాలను పునర్నిర్వచిస్తుంది. ఈ సంప్రదాయాన్ని సమర్థిస్తూ, పోకో ఇప్పటివరకు ప్రవేశపెట్టిన అత్యంత పనితీరు కేంద్రీకృత స్మార్ట్‌ఫోన్ గా పోకో ఎఫ్6 5జీను తయారు చేసినట్లు పోకో ఇండియా కంట్రీ హెడ్ హిమాన్షు టాండన్ తెలిపారు.

గృహ ఫైనాన్సింగ్‌లో దూసుకుపోతున్న ఐఐఎఫ్ఎల్

నవతెలంగాణ - హైదరాబాద్

ఐఐఎఫ్ఎల్ హోరీమ్ ఫైనాన్స్ ఏయూఎంలో రూ.35,000 కోట్లను అధిగమించి సరసమైన గృహ ఫైనాన్సింగ్లో భారతదేశపు అగ్రశ్రేణి ప్రొవైడర్గా అవతరించింది, ఎఫ్వై23లో రూ.28,512 కోట్లకు, ఎఫ్వై24లో రూ. 35,499 కోట్లకు, ఐఐఎఫ్ఎల్ హోరీమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తన అసెట్ అండర్ మేనేజ్మెంట్ (ఏయూఎం)లో 25% పెరిగింది. ఇది సగటు టిక్కెట్ పరిమాణం రూ. 14.26 లక్షలతో భారతదేశపు అతి పెద్ద సరసమైన హౌసింగ్ ఫైనాన్స్ సంస్థగా మారింది. మే 6, 2024 నాటి ఎక్స్చేంజ్ రిపోర్టింగ్ ప్రకారం, అబుదాబి ఇన్వెస్ట్మెంట్స్ అథారిటీ ద్వారా 20% వాటాతో ఐఐఎఫ్ఎల్ హోరీమ్ ఫైనాన్స్, ఎఫ్వై23లో రూ.2,712 కోట్ల నుండి ఎఫ్వై24లో రూ.3,317 కోట్లకు పెరిగి, 23% వైటవై వృద్ధిని నమోదు చేసింది. పన్ను తర్వాత లాభం ఎఫ్వై23లో రూ.768 కోట్ల నుండి రూ.24లో రూ.10 కోట్లకు 2% పెరిగింది. నికర వడ్డీ మార్జిన్లు 80 బేసిస్ పాయింట్లు మెరుగుపడ్డాయి. దేశంలోని అన్ని సరసమైన హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలలో కంపెనీ అతి తక్కువ ఖర్చు-ఆదాయ నిష్పత్తులను నిర్వహిస్తోందని సంస్థ సీఈఓ మోను రాత్రా తెలిపారు.